

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 27 | జనవరి | 2026 | పేజీలు : 22


## జిల్లాలను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాం

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



2 లో



## మహా ఘట్టానికి సమయం ఆసన్నం

తల్లులను దర్శించేందుకు...

తరలివస్తున్న భక్తజన ప్రవాహం

అడవితల్లి అనుగ్రహానికి

భక్తజన దాసోహం

భక్తి తరంగాల్లో మేడారం

మహాజాతర

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 26 (మేజర్ న్యూస్): వందల్లో మొదలైన భక్తజన ప్రవాహం లక్షల నుండి కోట్లకు చేరింది. అచంచల భక్తితో తల్లులను కొలిచేందుకు తమ భక్తి

మిగతా 2లో..

రాజ్యాంగ విలువలతో

## సమగ్ర అభివృద్ధే లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



దేశ ప్రగతికి ప్రజలందరూ

## పునరంకితం కావాలి

ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

2 లో



అభివృద్ధి, సంక్షేమ పథకాల పై

## ప్రత్యేక దృష్టి

పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

5 లో





## జిల్లాలో సమగ్ర అభివృద్ధి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

ఘనంగా గణతంత్ర దినోత్సవం... అలరించిన వేడుకలు

కలెక్టరేట్ లో, ధర్మ కంచ మినీ స్టేడియం లో జాతీయ జెండా ను ఆవిష్కరించిన కలెక్టర్

4 లో

## కాంగ్రెస్ పాలనలోనే రైతుకు పనిముట్లు

వచ్చే ఏప్రిల్ వరకు రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు

భూమిలేని పట్టణ ప్రజలకు 72గజాలతో ఇండ్లు

రాష్ట్ర రెవెన్యూ, గృహ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

8 లో



### మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు

గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన

కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క

4 లో



### జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తోంది

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

7 లో



ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



5 లో



## జిల్లాలను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాం



హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 26, మేజర్ న్యూస్, జిల్లాలను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేష శబరీష్ అన్నారు. సోమవారం 77 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు హనుమకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం హనుమకొండ జిల్లాకు సంబంధించిన ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధులను పూలమాలలు, శాలువలతో జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. విధుల్లో ఉత్తమ సేవలకు గాను వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సామాజిక సేవలు అందించిన పలువురికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందచేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆలరించాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలలో వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ , జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతికి ప్రజలందరూ పునరంకితం కావాలి





మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, జనవరి 26మేజర్ న్యూస్):దేశ ప్రగతికి ప్రజలందరూ పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం 77వ గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి,వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు.స్వతంత్ర సమర యోధులుకు సన్మానం చేసి,ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అంద జేశారు.వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం శాఖల ప్రగతిపై ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహ బూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,ఎస్పీ డాక్టర్ శబరీష్,అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి,కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మహా ఘట్టానికి సమయం ఆసన్నం

మొదటి పేజీ తరువాయి..

విశ్వాసాన్ని ప్రదర్శించేందుకు మేడారం వేదిక అయింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర గురించి ఎంత చెప్పినా తక్కువే. తల్లుల మహిమకు కోట్లాదిగా వస్తున్న భక్తజన ప్రవాహమే ప్రత్యక్ష నిదర్శనం గా నిలుస్తుంది. సృష్టి ఆరంభ నాదంలా మోగే భక్తి స్వరం కాలాన్నే నిలిపివేసే ఆధ్యాత్మిక అనుభూతి గిరిజన జీవన సంస్కృతికి శాశ్వత ప్రతీకగా నిలిచిన సమ్మక్క సారలమ్మ మహాజాతరకు శుభారంభం లభించింది. అడవులు, కొండలు, వాగులు అన్నీ ఒక్కసారిగా దేవాలయాలుగా రూపాంతరం చెంది, మేడారం అరణ్యం భక్తి వెలుగులతో విరాజిల్లుతోంది. ధర్మ రక్షణకై తన ప్రాణాన్నే సమర్పించిన మహాశక్తి సమ్మక్క తల్లి, త్యాగానికి ప్రతిరూపమైన కుమార్తె సారలమ్మల ఆహ్వానానికి స్పందించిన భక్తజనం, తన మనసులోని వేదనను మొక్కులుగా మలుచుకొని దేవతల పాదాల చెంత అర్పిస్తోంది. అడవితల్లి దర్శనంతో జీవితాలకు పరిపూర్ణత లభిస్తుందన్న అచంచల విశ్వాసంతో లక్షలాది మంది భక్తులు మేడారం వైపు అడుగులు వేస్తున్నారు. బుధవారం పగిడిద్దరాజు, గోవిందరాజు, నాగులమ్మ, సారలమ్మ జాతర ప్రారంభ ఘట్టం నుంచి గురువారం వనదేవత సమ్మక్క గద్దెల ప్రాంగణానికి చేరుకోవడంతో మేడారం ఓ మహాశక్తి క్షేత్రంలా మారిపోతుంది. గద్దెల వద్ద వినిపించే జై సమ్మక్క జై జై సమ్మక్క నామస్మరణలు, వనమంతా వ్యాపించే ధూపదీపాల సువాసన, భక్తుల కళ్లలో కనిపించే తృప్తి అన్నీ కలసి ఈ జాతరను కేవలం పండుగగా కాక ఆత్మకు శాంతినిచ్చే మహా ఆధ్యాత్మిక అనుభూతిగా మలుస్తున్నాయి. ప్రకృతి మాత ఒడిలో జరిగే ఈ మహోత్సవానికి మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆలోచనతో మాస్టర్ ప్లాన్ అమలు చేసి 251 కోట్ల రూపాయలతో మేడారంను మహానగరంగా



తీర్చిదిద్దారు. ఇందులో 101 కోట్ల రూపాయలతో రాతి ప్రాకారాలతో సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని అత్యంత సుందరంగా రూపొందించారు. ఇప్పుడు మేడారం మహా జాతర సరికొత్త రూపాన్ని సంతరించుకుంది. ఇందుకు అనుగుణంగా మేడారం మహా జాతరలో భక్తులకు పాలన యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, వైద్య సేవలు, భద్రత, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. అడవీ మార్గాలు వెలుగులతో అలంకరించబడి, మేడారం దివ్య ధామంగా భాసిల్లుతోంది.

# రాజ్యాంగ విలువలతో సమగ్ర అభివృద్ధే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 26 మేజర్ న్యూస్:రాజ్యాంగ విలువలతో సమగ్ర అభివృద్ధే లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా మైదానంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్,



సాయుధ దళాలు, ఎన్సీసీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కల్పించిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సాధనలో ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరిస్తూ జిల్లా అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని



పిలుపునిచ్చారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 1.85 కోట్లకు పైగా మహిళలు ప్రయాణం చేయగా, రూ.97 కోట్లకుపైగా ఆదా అయ్యిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య బీమా పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో జిల్లాలో 39,605 మంది లబ్ధి పొందగా, రూ.88 కోట్లకు పైగా వ్యయం చేసినట్లు తెలిపారు.రైతు బరోసా పథకం ద్వారా 1.24 లక్షల మంది రైతులకు రూ.96 కోట్ల పెట్టుబడి సాయం అందించామని, రూ.2 లక్షల రుణమాఫీ, రైతు బీమా పథకాలతో రైతులకు భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 3,943 ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటివరకు రూ.51 కోట్లకుపైగా విడుదల చేసినట్లు తెలిపారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ హనుమకొండ జిల్లా కోర్టుల్లో

# ఘనంగా గణతంత్ర వేడుకలు

## న్యాయమూర్తులు, బార్ అధ్యక్షులచే పతాకావిష్కరణ

వరంగల్ లీగల్ జనవరి 26: మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టుల్లో వేరువేరుగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి. వి బి నిర్మల గీతాంబా త్రివర్ణ పతాకాన్ని ఎగరేశారు. జాతీయ గీతాలాపన అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్లు, వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎం సాయి కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్, బార్ కార్యవర్గం పలువురు సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా కోర్టులో ఇన్చార్జి




ప్రధాన న్యాయమూర్తి. బి అపర్ణాదేవి త్రివర్ణ పతాకాన్ని ఎగరేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కోర్టు, సబ్ కోర్టు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్ లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ, బార్ కార్యవర్గం, సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణ లు ఆయా



న్యాయవాద సంఘాల భవనాల సమీపంలో ఏర్పాటుచేసిన త్రివర్ణ పతాకాన్ని ఎగరేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల తదితర కార్యవర్గం, పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు, బార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకే పెద్దపీట

## ఇందిరమ్మ చీరల పంపిణీ

## ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, జనవరి26మేజర్ న్యూస్):కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.సొమవారం పట్టణంలోని వీరబ్రహ్మం మండపంలో తెలంగాణ ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమామే ద్వేయంగా మన ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచే స్తుందని అన్నారు.ముఖ్యంగా అక్క చెల్లలా కోసం ఇందిరమ్మ క్యాంటీన్ ,ఇందిరమ్మ ఇళ్లు ,ఇందిర మహిళా శక్తి ద్వారా బ్యాంకులో వడ్డీ లేని రుణాలు ఇలా మహిళా సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఇందిర





మహిళాశక్తి ,స్వయం సహాయక సంఘాల కోసం పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయిస్తున్నారని తెలిపారు.గ్రామీణ మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి మన అభివృద్ధికి కృషిచేయాలని,గత పదేళ్లుగా మన తెలంగాణను అప్పుల కుప్పగా మార్చి మన మున్సిపాలిటీని గత పాలకులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచి ఎన్నికలు వచ్చిందని కల్లిబొల్లి కథలు చెపుతూ ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు.మహిళలను కోటీశ్వరులు చేయాలని చూస్తున్న రేవంత్ సర్కార్ కి అండగా ఉండాలని కోరారు.మహిళా శక్తి ఏంటో మున్సిపల్ ఎన్నికల్లో చూపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, ఎమ్మార్వో రాజేశ్వర్,డిసిఎం విజయ,కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివర్ణ పతాక రూపంలో గణపేశ్వరుడి అలంకరణ



గణపురం రూరల్, జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం త్రివర్ణ పతాకం అలంకరణలో గణపేశ్వర స్వామిని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, జనవరి 26మేజర్ న్యూస్):భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. సొమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలతో పాటు ప్రతి ఒక్కరూ తమ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యమని, విధుల్లో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో పని చేయాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు

**ప్రపంచంలో ఎక్కడైనా ఆదివాసీలు అడవి ,ప్రకృతి మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తారు**

**గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన - కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క**



తాడ్వాయి జనవరి 26మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మేడారం గద్దల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన హాకా నృత్యాన్ని వారు ప్రదర్శించారు.హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్ర దాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది.ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ-న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన





సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు.ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు.అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క-సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు.ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా,జిల్లా అధికారులు, పూజారులు,తదితరులు పాల్గొన్నారు.

---

# అధికారులు సమన్వయంతో పని చేసి మహా శివరాత్రి మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**50 సంవత్సరాల తరువాత మహో రథోత్సవము**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య, అధికారులు సమన్వయంతో పని చేసి మహా శివరాత్రి మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. సోమవారం పరకాల పట్టణములోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 15 వ తేదిన అత్యంత ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న మహా శివరాత్రి మహోత్సవ వేడుకల పై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆలయ అర్చకులు, అధికారులు, ఆలయ పాలక వర్గ సభ్యు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రి మహోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించాలన్నారు. సుమారు 50 సంవత్సరాల తరువాత మహా రథోత్సవము ఎంతో వైభవంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో పరకాల ఆర్డిఓ నారాయణ, తహశీల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ప్రముఖ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్



కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, డాక్టర్ సరోజన సత్యనారాయణ, కందుకూరి శ్రీధర్, తోట రవి, నవీన్, సావులారామ్, సంధ్య సత్యనారాయణ, వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ , ఈఓ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

---



# శారదా విద్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




పరకాల, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య, పరకాల పట్టణంలోని శారదా విద్యాలయ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు గంధ్ర ఉమాదేవి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన దేశం 1950 జనవరి 26న రిపబ్లిక్ గా అవతరించిందన్నారు. భారత రాజ్యాంగ గొప్పతనాన్ని విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. దేశంలోని పౌరులందరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులని, కష్టపడి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి,



పట్టుదలను విద్యార్థులకు వివరించారు. వేడుకల్లో విద్యార్థులు తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలను ప్రతిబింబించేలా తమ నృత్యాలతో కనువిందు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సుజిని, నిరోష, రజని, రజిత, మంజుల, నాగరాజు, ప్రశాంత్, తాజోద్దిన్, శ్రీనివాస్ తో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వం

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం -

భూపాలపల్లి అభివృద్ధికి భారీ శంకుస్థాపనలు

పేదల హక్కులే లక్ష్యం

భూపాలపల్లిలో 15 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం

సంక్షేమంఅభివృద్ధి రెండూ ప్రజా ప్రభుత్వ లక్ష్యం:

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి









భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 26 మేజర్ న్యూస్ :ప్రజల కోసం కష్టపడుతున్న ప్రజా ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ప్రజల ఆశీర్వాదాలు ఉంటాయని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీలో రూ.2 కోట్లతో నిర్మించనున్న బంజారా భవన్కు, రూ.2 కోట్లతో చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి పనులకు, రూ.11 కోట్లతో నిర్మించనున్న డ్రైనేజీ సీసీ రోడ్ల పనులకు ఎంపీ కడియం కావ్య భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు.అనంతరం డా. బీఆర్ అంబేద్కర్ కూడలిలో జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లాలో తరతరాలుగా భూములు సాగు చేసుకుంటున్న రైతులు హక్కు పత్రాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి అర్హుడికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదలను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం కాదని, ఇది పూర్తిగా ప్రజల ప్రభుత్వమని స్పష్టం చేశారు.రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలు, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణం చేపడతామని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా తరతరాలుగా భూములు సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు కల్పిస్తామని చెప్పారు. ప్రతి మనిషికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 514 గ్రామాల్లో సర్వే పూర్తయిందని, ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి సర్వే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.జిల్లాకు మొదటి విడతగా 3,500 ఇండ్లు ఇచ్చామని, ఏప్రిల్లో మరో 4,000 ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇంకా మూడు విడతల్లో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి పనిచేస్తుందని అన్నారు.గత ప్రభుత్వ పాలకులు పేదల కోరికలు పట్టించుకోలేదని, ధనిక రాష్ట్రాన్ని అప్పగించినా పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు. కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం మంచి చేస్తుంటే ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు తమ ప్రభుత్వానికి రిఫరెండం అని మంత్రి సవాల్ విసిరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, భూపాలపల్లి పట్టణంలో రూ.63 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో రూ.55 కోట్లతో ఏటీసీ కేంద్రం, రూ.26 కోట్లతో నర్సింగ్ కళాశాల, రూ.87 కోట్లతో కోర్టు భవనం నిర్మాణంలో ఉన్నట్లు చెప్పారు. భూపాలపల్లి నుంచి గూడేప్పాడు వరకు రూ.664 కోట్లతో నాలుగు వరుసల రహదారి, రూ.500 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా రద్దు చేస్తారనే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని స్పష్టం చేశారు.పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య మాట్లాడుతూ, ఇచ్చిన మాటలను చేతల్లో చూపే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తీసుకొస్తామని తెలిపారు. టూరిజం ప్రాజెక్టులు, నవోదయ విద్యాలయం, రైల్వే లైన్ మంజూరుకు కృషి చేస్తామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టయ్య, శ్రీదేవి, వైస్ చైర్మన్ రాజేందర్, ఆర్టీఐ సభ్యులు రామచంద్రయ్య, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రత్యేక దృష్టి

పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి

వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఖుష్ మహల్ మైదానంలో జాతీయ పతాకాన్ని

ఆవిష్కరించిన కలెక్టర్







వరంగల్, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య, అభివృద్ధి, సంక్షేమ పథకాల పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పేదల , బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కి ఎప్పటికప్పుడు వినూత్న పథకాలకు శ్రీకారం చుడుతూ సంక్షేమ ఫలాలను అట్టడగు వర్గాలకు చేరవేస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో వివిధ శాఖ ల ద్వారా అమలవుతున్న సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. జిల్లాలో 2025 వానాకాలం సీజన్ లో లక్ష 56 వేల 400 మంది రైతులకు 2 లక్షల 70వేల 618 ఎకరాలకు 162 కోట్ల 30 లక్షల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. వరంగల్ జిల్లాలో రెండు లక్షల రుణాల వరకు ఉన్న 54 వేల 226 మంది రైతులకు 422 కోట్ల 37 లక్షల రూపాయల మేర చ రుణ మాఫీ చేసినట్లు తెలిపారు. రైతు బీమా కింద జిల్లాలో మరణించిన 137 మంది రైతు కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున 6 కోట్ల 85 లక్షల రూపాయలను నామిని బ్యాంకక్ ఖాతాలో జమచేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో మొత్తం 9, 684 ఇండ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు 6,391 మంది లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందుకు సంబంధించి 134 కోట్ల 30 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు ఆసరాగా 2లక్షల 90వేల 310 మంది లబ్దిదారులకు 509 రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల 5వేల 516 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 5 కోట్ల 90 లక్షల మంది మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. లక్ష 34 వేల 564 గ్యాస్ లబ్దిదారులకు 4లక్షల 85 వేల 200 సిలిండర్లు సరఫరా చేసి వారి ఖాతాలలో సబ్సిడి కింద 14 కోట్ల 18 లక్షల రూపాయలను జమ చేసినట్లు తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద జిల్లాలో ఒక లక్ష 31 వేల 624 గృహాలకు 2023 మార్చి నుండి ఇప్పటి వరకు దాదాపు 95 కోట్ల 39 లక్షల సబ్సిడి ప్రభుత్వం భరించి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్ కుమార్ లతో కలిసి ప్రశంస పత్రాలను అందచేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందచేశారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి అంకిత్ కుమార్ లు పరిశీలించారు.

# జిల్లాలో సమగ్ర అభివృద్ధి



**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**ఘనంగా గణతంత్ర దినోత్సవం**

**అలరించిన వేడుకలు**

**కలెక్టరేట్ లో, ధర్మ కంచ మినీ స్టేడియం లో**

**జాతీయ జెండా ను ఆవిష్కరించిన కలెక్టర్**

**పోలీస్ గౌరవ వందన స్వీకరణ**

**జిల్లా అభివృద్ధి పైన సందేశం**

**సాంస్కృతిక కార్యక్రమాలతో మారు మోగిన స్టేడియం**

**ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు**

**వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు**





జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య: అన్ని రంగాల్లో జిల్లా లో అభివృద్ధి గణనీయం గా జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారంభారత గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని77 వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా లో ఘనంగా నిర్వహించారు.ముందుగా కలెక్టరెట్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ జెండా ను ఆవిష్కరించి అనంతరం స్థానిక స్టేడియం లో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరయ్యారు.ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ నిర్వహణ ముగిసిన అనంతరం జిల్లా లోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సమగ్ర సందేశాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా ప్రజలకు తెలిపారు.చేనేత రుణ మాఫీ పథకం క్రింద 293 మంది లబ్దిదారులకు గాను రూ.2,06,25,000రూపాయల చెక్కులను అందించారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.వివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులకు, వారి సిబ్బంది కి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందించారు.పోలీస్, వ్యవసాయం, ఉద్యనవన, జిల్లా గ్రామీణభివృద్ధి, మెప్మా, తదితర శాఖల వారు పెట్టిన స్టాల్స్ ని కలెక్టర్, అదనపు కలెక్టర్ లు,డీసీపీ పరిశీలించి ఏర్పాటు తీరును అభినందించారు. కార్యక్రమం లో జనగామ శాసనసభ్యులు పల్లా రాజ్వశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీవో లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల సేవలో చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం

**గిరిజన జాతరకు తమ వంతు సహకారం**

**కదిలి వచ్చిన కార్పోరేట్ వైద్యం**

**సేవా గుణంలో మరోసారి తన వైఖరిని చాటుకున్న**


**డాక్టర్ తరుణ్ రెడ్డి చంద్రికదంపతులు**

**నేడు మంత్రి సీతక్క, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ**

**దుద్దిల్ల శ్రీనుబాబు చేతుల మీదుగా ప్రారంభం**

మేడారం, జనవరి 26 (మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా కేంద్రంలో వైద్యరంగంలో విశేష సేవ అందిస్తున్న చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. ఇప్పటికే మంత్రి సీతక్క స్ఫూర్తితో తాడ్వాయి మండలంలో అనేక సామాజిక సేవలు







చేస్తూ గోత్తి కోయిల విద్యాభ్యాసం కోసం పాఠశాలను ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ సేవాగుణంలో ముందుగా నిలిచిన చక్రవర్తి యాజమాన్యం డాక్టర్ తరుణ్ రెడ్డి చంద్రిక దంపతులు మరోసారి మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరకు తరలివచ్చే భక్తులకు సేవ చేసేందుకు ముందుకు వచ్చారు. మేడారం సమ్మక్క సారమ్మ తల్లి జాతర మూడు కోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు ఏర్పాటు చేశారు ఈ క్రమంలో 50 పడకల ఆసుపత్రి ఉన్నప్పటికీ సుమారు 2000 మందికి పైగా వైద్యులు ప్రథమ చికిత్స చేస్తుంటారు. అయితే మొట్టమొదటిసారిగా ఓ కార్పొరేట్ ఆసుపత్రి యాజమాన్యం మేడారం జాతరకు తరలివచ్చే భక్తులకు సేవ చేసేందుకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం గమనార్హం. మంగళవారం మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ దుద్దిల్ల శీను బాబు చేతుల మీదుగా మేడారంలో ఉచితంగా వైద్య శిబిరం ప్రారంభమవుతుంది. మేడారంలోని గిరిజన మ్యూజియం ఎదురుగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా మేడం జాతరకు తరలివచ్చే ఎంతో మంది భక్తులకు వైద్య సేవలు అంది అవకాశం ఉంది.



## డిసిసి భవన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన కుడా చైర్మన్ ,**

**డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామిరెడ్డి**

హనుమకొండ టౌన్, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించినారు. కార్యక్రమంలో హన్మకొండ పశ్చిమ శాసనసభ్యుల నాయిని రాజేందర్ రెడ్డి ,వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, శాసనమండలి సభ్యులు బస్వరాజ్ సారయ్య , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అయూబ్, పిసిసి ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి ,ఇవివి శ్రీనివాస్ రావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి దుదిల్ల శీను బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, మున్సిపల్ ఫోర్ లీడర్ తోట వెంకన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాల వల్ల భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని బాబా సాహెబ్ అంబేద్కర్ మహాత్మా గాంధీ కన్న కలలను నిజం చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజలకు అందించాలని అన్నారు. సమాజంలో నిరక్షరాస్యత అంటరానితనాన్ని రూపుమాపాలని పిలుపునిచ్చారు.

# జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తోంది

- అన్ని వర్గాలప్రజలకు సంక్షేమ పథకాలు అమలు
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరణ





ములుగు ప్రతినిధి, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తోందని, అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. 77వ గణతంత్ర వేడుకల్లో భాగంగా ములుగు కలెక్టరేట్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ జిల్లా ప్రగతి వినిపించారు. బ్రిటిష్ పాలన అనంతరం 1950 జనవరి 26న భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందని పేర్కొన్నారు. ప్రజాసేవకులుగా ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న ప్రయాణం ఫలప్రదంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు.

### - జిల్లాలో 5275మందికి ఇందిరమ్మ ఇండ్లు..

మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 50,117 మంది లబ్ధిదారులను గుర్తించి 1,64,000కుపైగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసి రూ.4.38 కోట్లకు పైగా సబ్సిడీ చెల్లించినట్లు కలెక్టర్ తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 41,992 కుటుంబాలకు రూ.27.77 కోట్ల సబ్సిడీ అందించామని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా జిల్లాలో 5,275 ఇండ్లు మంజూరు కాగా, 4,486 ఇండ్లకు లేఔట్ మార్కింగ్ పూర్తై నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 4,867 మందికి రూ.19.83 కోట్ల విలువైన చికిత్సలు అందించామని, 3,811 మంది గర్భిణీలు నమోదు కాగా 75 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగాయని తెలిపారు. 108, 102 వాహనాల ద్వారా 13,856 ట్రిప్పులతో 26,285 మందికి వైద్య సేవలు అందించామని, ఏటూరునాగారం సీహెచ్సీలో 297 డయాలసిస్ రోగులకు 2,899 సెషన్లు నిర్వహించామని వెల్లడించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఓ, ఐక సేవలు గణనీయంగా పెరిగాయని, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా 134 రకాల పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ రెండో సంవత్సరానికి 50సీట్లకు అనుమతి లభించడంతో పాటు డీఎంఎల్సీ, డీఎంఎస్టీ కోర్సులు ప్రారంభించినట్లు చెప్పారు.

### రూ.99కోట్ల రైతుభరోసా జమ..

మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా జిల్లాలో 1.72 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ.117 కోట్ల మేర ఆదా పొందారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతు భరోసా కింద 79,481 రైతుల ఖాతాల్లో రూ.99.10 కోట్లు జమ చేశామని, రైతు బీమా కింద 87 కుటుంబాలకు రూ.4.35 కోట్లు అందించామని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో 1,33,687 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.295.28 కోట్లు చెల్లించగా, సన్న ధాన్యానికి రూ.24.21 కోట్లు బోనస్గా ఇచ్చినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా వికలాంగులు, వృద్ధులకు పింఛన్లు చెల్లించామని, మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఇందిరా మహిళా శక్తి కాంటీన్లు, డైరీ, పౌల్ట్రీ, మిల్క్ పార్లర్, మొబైల్ రిటైల్ అవుట్లెట్లు వంటి ఉపాధి కార్యక్రమాలు ప్రోత్సహించామని చెప్పారు. బ్యాంక్ లింకేజీ కింద 2,073 స్వయం సహాయక సంఘాలకు రూ.214.85 కోట్ల రుణాలు మంజూరు చేశామని, స్త్రీనిధి ద్వారా రూ.11.97 కోట్ల రుణాలు అందించామని వివరించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ద్వారా రాష్ట్రస్థాయి పోటీల్లో ములుగు జిల్లా 12 పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్గా నిలిచిందని తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా ఆరోగ్య లక్ష్మి, ఐక్కఖి పథకాల కింద పోషకాహారం, బాలల పరిరక్షణ చర్యలు చేపట్టామని చెప్పారు. మేడారం మహాజాతర నిర్వహణకు 21 శాఖలకు రూ.151 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు.

### - ఆర్అండ్బీ ద్వారా రూ.373కోట్ల పనులు..

రహదారులు, భవనాల శాఖ ద్వారా వివిధ పథకాల కింద రూ.373.20 కోట్లతో 121 పనులు చేపట్టామని, హాం మోడల్ ద్వారా గ్రామాల నుంచి మండల కేంద్రాలకు రోడ్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. నీటిపారుదల శాఖ ద్వారా 58,961 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, విద్యాశాఖలో కొత్త పాఠశాలలు, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. అటవీ, మత్స్య, పశుసంవర్ధక, ఉద్యానవన, పరిశ్రమలు, కార్మిక శాఖల ద్వారా విస్తృత అభివృద్ధి చర్యలు చేపట్టామని వివరించారు. భూభారతి ఆర్వోఆర్ చట్టం-2025 ద్వారా రెవెన్యూ రికార్డులను పారదర్శకంగా నిర్వహిస్తూ 36,673 దరఖాస్తులు స్వీకరించి 6,284 పరిష్కరించినట్లు తెలిపారు. పర్యాటక శాఖ ద్వారా రామప్ప ఐలాండ్లో రూ.13 కోట్లతో వసతుల అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో సేవలందిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ, జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు.

## పరకాల నుండి మేడారం వెళ్లు బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని అంగడి మైదానంలో పరకాల నుండి మేడారం వెళ్లు బస్సులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. స్థానిక పరకాల మేడారం క్యాంపు(పశువుల సంత) నుండి 160 బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. నేటి నుండి జనవరి 31 వరకు ఆర్టీసీ బస్సులను నడుపుతామని అన్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండేలా అధికారులు ప్రత్యేక





చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలకు 'మహాలక్ష్మి పథకం' కింద ఉచిత ప్రయాణ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేడారం జాతర ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పండుగగా అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ పవిత్ర క్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిందని అన్నారు. శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాసమల్ల కృష్ణ కు ఉత్తమ రేడియోగ్రాఫర్ గా అవార్డు



పరకాల ,జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన రేడియోగ్రాఫర్ రాసమల్ల కృష్ణ కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, డీఎంహెచ్వో అప్పయ్య, ఉన్నతాధికారులు అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ పేదల పట్ల చూపిస్తున్న ప్రేమను, వారి సేవలను గుర్తించి అవార్డును అందుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని, ఇలాగే నిర్వీరమంగా , నిరంతరం పని చెస్తానని నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు.

# అన్ని రంగాలలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**ఫోన్ ట్యాపింగ్ పై సిట్ విచారణ త్వరితగతిన పూర్తి చేయాలి**

**రైతు భరోసా నిధుల విడుదల చేయాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



జఫర్ ఘఢ్, జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణ అభివృద్ధి తో పాటు అన్ని రంగాలలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మండలంలోని సాగరం గ్రామంలో గాద ఇన్నారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా తో పాటు అన్ని రంగాలలో తీవ్రంగా విఫలమదని ఆరోపించారు. రెండు సంవత్సరాలుగా ఫోన్ ట్యాపింగ్ పై షిప్ విచారణ పేరుతో సాగదీస్తూ నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు త్వరితగతన సిట్ విచారణ పూర్తి చేసి తమలాంటి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు రైతు భరోసా అనేది విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే రైతుకు పనిముట్లు

**- వచ్చే ఏప్రిల్ వరకు రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు**

**- భూమిలేని పట్టణ ప్రజలకు 72గజాలతో ఇండ్లు**

**- రాష్ట్ర రెవెన్యూ, గృహ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

మరిపెడ,జనవరి 26,మేజర్ న్యూస్(సూర్య):నాటి ప్రభుత్వం కేవలం రైతు బంధు ఇచ్చి చేతులు దులుపుకుందని,కానీ ప్రజాపాలనలో రైతు భరోసా, బోనస్ అందిస్తూనే వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ పై రైతులకు అందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రైతులకు రూ.3.16కోట్ల విలువ చేసే రైతు పనిముట్లను అందించామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యంత్రాలను క్రమం తప్పకుండా దఫాల వారీగా అందజేస్తామన్నారు. సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నుంచి అర్హులైన వారికి మంజూరైన రైతు సబ్సిడీ యంత్రాలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ తో కలిసి అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజాప్రభుత్వం రావాలని,ప్రజా ప్రభుత్వం వస్తేనే రైతన్నల కష్టాలు తీరతాయని,రైతులను ఇబ్బంది పెట్టిన బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి రైతులకు మేలు చేసే ప్రజాప్రభుత్వాన్ని బలపర్చారన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రైతుల పాలిట గుదిబండగా మారిన ధరణిని బంగాళాఖాతంలో వేసి.. భూ భారతి లాంటి రైతు చుట్టం లాంటి చట్టాన్ని తెచ్చి భూ తగాదాల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఆ నాటి బీఆర్ఎస్ అధికారంలో ఉండగా వరి వేస్తే ఉరి అని చెప్పిందని,కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలు పండిస్తే బోనస్ వేస్తామని చెప్పి క్రమం తప్పకుండా బోనస్ వేస్తున్నామన్నారు.

### ప్రజా హిత సంక్షేమం..

ప్రజల సుభిక్షం కోసం ఇప్పటికే నిరుపేదలకు సన్నబియ్యం,200యూనిట్ల ఉచిత కరెంటు, విద్యార్థులకు కాస్మొటిక్ మెస్ ఛార్జిలు పెంపు,ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలు, రాష్ట్రంలో సుమారు 26లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.గత పాలకులు పదేళ్ల అధికారంలో ఉన్నా రుణమాఫీ చేయకుండా రైతన్నలను



అరిగోస పెట్టారన్నారు.డబుల్ బెడ్రూంలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారన్నారు.

### స్థలంలేని నిరుపేదలకు శుభవార్త..

వచ్చే ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, అంతే కాకుండా ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. పట్టణ ప్రాంతాల్లో కొంత మందికి ఇండ్ల స్థలాలు లేని అర్హులైన పేదవారికి 72గజాల చొప్పున కేటాయించే మహత్తరమైన కార్యక్ర మాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించాలన్నారు. ప్రజలకు అన్ని విధాలా మేలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో తప్పకుండా గెలిపించాలని కోరారు.కాగా రైతులకు సబ్సిడిపై యంత్రాను క్రమం తప్పకుండా అందజేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి సరిత తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్,యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సుధాకర్ నాయక్,మార్కెట్ వైస్ ఛైర్మన్ ఐలమల్లు, అధికారులు ఏడీఏ విజయ్ చంద్రా,మరిపెడ ఏవో వీరాసింగ్,తహసీల్దార్ కృష్ణవేణి,ఎంపీడీవో వేణు గోపాల్ రెడ్డి,ఎంపీవో సోమ్లాల్,కమిషనర్ విజయానంద్,నాయకులు బానోత్ రాంలాల్,గంధసిరి అంబరీష,కాలం రవీందర్ రెడ్డి,అఫ్జల్,సురబోయిన ఉప్పలయ్య,బోర గంగయ్య, లక్ష్మీపతి,గుండగాని వెంకన్న,గంధసిరి భిక్షపతి, కుడితి నరసింహా రెడ్డి, ముదిరెడ్డి నరేష్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్, ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్, భూక్యా వెంకన్న, బుర్ర నవీన్ యాదవ్, వాంకుడోత్ రవి,తేజావత్ నెహ్రూ నాయక్,అక్కినపెల్లి వెంకట సాయి,నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రావణుని పారదోలి పాలకుర్తిలో రాముడి రాజ్యం తెచ్చారు

**తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి**

తొర్రూర్ జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య : పాలకుర్తి నియోజకవర్గం లో రావణుని పాలన పారదోలి రాముడి రాజ్యం తెచ్చారని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూర్ మున్సిపల్ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అధ్యక్షతన, పలు వార్డుల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో భాగంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై 13 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి లక్ష కోట్లు కొల్లగొట్టి జేబులు నింపుకున్నారని, పేదవాడికి ఉండడానికి ఒక ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు., పేదవాడికి ఇల్లు ఇస్తే ఎలాంటి కమిషన్ రాదని ఉద్దేశంతో కమిషన్ పనులకే ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధనవంతులు తినే సన్నబియ్యాన్ని పేద ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది అన్నారు. ఒకవైపు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించుకుంటూనే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. దానిలో భాగంగానే గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కూడా తొలగించకుండా పేద ప్రజలకు అందిస్తున్నామన్నారు. ప్రజలకు ఉపయోగలేని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగిస్తుందని, ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈనాడు పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఇందిరమ్మ చీరలు, పేద వర్గాల ప్రజలకు అందిస్తున్నామన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో ప్రజాధనాన్ని కొల్లగొట్టిందని, ఆ చీరలు వ్యవసాయదారులు కోతుల బెడదకు వ్యవసాయ భూమిలో పంటకు చుట్టూ తెరలు కట్టడానికి పనికొచ్చాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన లో అన్ని వర్గాల ప్రజల యొక్క సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నాడని ఆయన గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో పేదల సంక్షేమాన్ని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూర్ మున్సిపల్ కేంద్రంలో 16 వార్డులకు 16 వార్డులు గెలిపించి మరోసారి బిఆర్ఎస్ పార్టీ కి పట్టణ ప్రజలు తగిన బుద్ధి



చెప్పవలసిన సమయం ఆసన్నమైందన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని, గత అసెంబ్లీ ఎన్నికల్లో, టక్కు టమారా గజకర్ణ గోకర్ణ విద్యలు అవలంబించిన రావణుడు లాంటి అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించి, పాలకుర్తి పౌరుషాన్ని తెలంగాణ రాష్ట్రానికి చాటి చెప్పారన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు అధికారంలో ఉంటదని, మళ్లీ ఐదు సంవత్సరాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తదని ఆయన పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఏ అవసరం వచ్చినా, భవిష్యత్తులోతొర్రూరు పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి రాష్ట్ర మంత్రిగా నేను అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య పార్టీ నాయకులు చాపల బాపిరెడ్డి పెదగాని కళావతి సోమయ్య, పొనుగోటి సోమేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి , నిరంజన్ రెడ్డి హనుమండ్ల దేవేందర్ రెడ్డి, నరేష్ రెడ్డి అనుమండ్ల నరేందర్ రెడ్డి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# త్యాగాల పునాది భారత రాజ్యాంగం

## - జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాల

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 26మేజర్ న్యూస్): త్యాగాల పునాది భారత రాజ్యాంగమని జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాల, ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు గుగ్గీళ్ళ పీరయ్య మాదిగ అన్నారు.సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని కెటిఆర్ కాలనీలో దళితరత్న,అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత కొంద్ర ఎల్లయ్య అద్యక్షతన నిర్వహించిన రాజ్యాంగ అగాహన సెమినార్ లో మొదట అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం హక్కులతో పాటు విధులను, భాద్యతలను కూడా ఇచ్చిందని, రాజ్యాంగం ఎన్నో త్యాగలకు ప్రతీక అని అన్నారు, త్యాగాల పునాదినె భారత రాజ్యాంగమని అటువంటి రాజ్యాంగాన్ని పూర్తిగా అవగాహనా చేసుకోవాలని అన్నారు,దానిని కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతిఒక్కరిదని పేర్కొన్నారు. అంబేద్కర్ తన



నలుగురు పిల్లల్ని కోల్పోయి ఈ రాజ్యాంగాన్ని మనకందించాడని, 77 ఏళ్ళ రాజ్యాంగంలో రాజ్యాంగపు హక్కులు కొల్లగొడుతున్నారని అన్నారు.ప్రతి ఒక్కరు రాజ్యాంగం పై అవగాహన కల్గి వుండాలని కోరారు.ఈకార్యక్రమంలో నాయకపోడు జిల్లా అద్యక్షులు పులి శ్రీనివాస్,ఉపేందర్, సంధ్య,ఉమా,రాధ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీస్ అధికారిగా కొడకండ్ల ఎస్ఐ రాజు



కొడకండ్ల,జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల,మండల ఎస్ ఐ రాజు ను సన్మానించిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా , జిల్లా పోలీసు ఉన్నత అధికారి డీసీపీ రాజమహేంద్ర నాయక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కొడకండ్ల ఎస్సై చింత రాజుకి శుభాకాంక్షలు.

## మండలంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

### - మురిసిన మువ్వన్నెల జెండా

### - ఐకెపి కార్యాలయంలో ఎగిరిన మువ్వన్నెల జెండా







కొడకండ్ల,జనవరి 26మేజర్ న్యూస్ (సూర్య) 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కొడకండ్ల,మండలంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఐకెపి కార్యాలయంలో ఏపీఎం నరసయ్య పతాకావిష్కరణ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లౌకిక, సామ్యవాద, సౌభ్రాతృత్వానికి మారుపేరు భారత రాజ్యాంగం అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి వల్ల రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు ప్రతి వ్యక్తికి స్వతంత్రం లభించిందని, హక్కులు కల్పించబడ్డాయని ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయాల అధికారులు, సి సి లు డి సోమయ్య, వెంకయ్య సిద్ధి మల్లయ్య,సిబ్బంది నైబర్హుడ్ సెంటర్ సిసి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



బచ్చన్నపేట జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన యాప చెట్టు శంకరయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మేమున్నాము అన్న ధైర్యం చెప్పి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరఫున కోడూరు శివకుమార్ గౌడ్ 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఫౌండేషన్ సభ్యులందరికీ వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఆర్థిక సాయం అందించిన వారిలో కలకుంట్ల సంతోష్ గౌడ్,పాతకోటి మల్లేశం, వేముల వేణుగోపాల్ గౌడ్,కందుకూరి శంకరయ్య, బెజాడి మల్లేశం,అంబాల క్రాంత్ కుమార్ గౌడ్,కోపురపు సిద్ధారెడ్డి,చల్ల కమలాకర్,ఎండి ఇసాక్,పాత కోటి సత్తయ్య,కుందారం శారద, శ్రీనివాస్ పాల్గొన్నారు వీరందరూ ఫౌండేషన్ తరపున వీరందరికీ ధన్యవాదాలు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

### - మృతుని భార్య సోమక్క ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు



నెల్లికుదురు జనవరి 26 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రానికి చెందిన వీరగాని ఉప్పలయ్య క్షణికావేశంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సోమవారంఎస్సై తెలిపిన వివరాల ప్రకారంగత అయిదు నెలల క్రితంమృతునిపాలివాళ్లువీరగాని వెంకన్న,సుధాగాని ఉపేందర్ లపెద్దమ్మను క్షణికావేశంలో చంపి మృతుడు ఉప్పలయ్యజైలుకు వెళ్లడం జరిగిందని,నెల రోజుల క్రితం వేడుక పై బయటికివచ్చాడని,వారి పెద్దమ్మను రాధమ్మ ను చంపాడనే కారణంతోతరచూ గొడవపడుతూ ఉండడంతో మృతుడుసైడ్ కాలువలో పడిపోయాడని, ఎప్పటికైనా తననుచంపుతారని భయపడుతూ ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలోఇంట్లో నుంచి బయటికి వెళ్లిపులి కుంట చెరువు కట్ట వద్దవేసుకొని మృతి చెందాడనివారి వల్ల నా భర్త చనిపోయాడా లేదా ఇంకే కారణంతో చనిపోయాడాఅని మృతునిభార్య సోమక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఉత్తమ సేవ ప్రశంస పత్రాలు అందుకున్న శాయంపేట సిఐ ఎస్సై





శాయంపేట, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల ప్రజలకు సిరి రంజిత్ కుమార్, ఎస్సై జక్కుల పరమేశ్వర్ అందించిన ఉత్తమ సేవలను గుర్తించి 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలను అందించి లా అండ్ ఆర్డర్ ను దుర్వినియోగం చేయకుండా మండలంలో ఎలాంటి అల్లర్లకు, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూసినందుకు గాను ప్రశంస పత్రాలను అందజేయడం ఆనందకరమన్నారు. ఇకముందు కూడా మండల ప్రజలతో స్నేహపూర్వకంగా ప్రజలకు ఎల్లవేళలా రక్షణ కల్పిస్తూ బాధ్యతగా ఉంటామని తెలిపారు.

## అనాధలకు అన్నం పెట్టే అమ్మ అశోక్‌కు ఉత్తమ సేవ పురస్కారం



శాయంపేట, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య : మానవత్వానికి మారుపేరుగా ఉన్న సామాజిక సేవకుడు అమ్మ అశోక్ ఉత్తమ సేవా పురస్కార అవార్డును కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల విధిగా 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్న అభాగ్యులకు ఒక పూట అన్నం పెడితే కలిగే తృప్తి కోటి రూపాయలు ఇచ్చిన దొరకదని, సార్ ఒక కొడుకుగా మారి ఆకలి కేకల మధ్య అలమటించే వారికి ఆపన్న హస్తం అందజేస్తూ సేవలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం తాను చేసిన సేవలను గుర్తించి అవార్డును అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.

# గెలుపు ఓటముల కన్నా క్రీడా స్ఫూర్తి ముఖ్యం

## - ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం
## - పెద్దబాయ్ తండ సర్పంచ్ రవీంద్రనాయక్





కొడకండ్ల,జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల, పెద్దబాయ్ తండాలోని గ్రామపంచాయతీలో సంక్రాంతి సంబరాల సందర్భంగా సర్పంచ్ రవీందర్ ఉప సర్పంచ్ మంగన లు ఏర్పాటుచేసిన ఆట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.. ఈ సందర్భ ంగావారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి గ్రామ ప్రజలతోపాటు పెద్దలు సహకరించాలని కోరారు. ముఖ్యంగా గ్రామంలో ప్రజలు ఎక్కువగా నిరక్షరాస్యులు ఉన్నారని, తమ పిల్లలందరికీ అక్షరాభ్యాసం చేసి అక్షరాస్యతలో మండలంలో మొదటి స్థానంలో ఉండాలని కోరారు. గ్రామంలో ఎలాంటి సహాయం చేయడానికి ముందు ఉంటానని వారు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో వార్డు మెంబర్లు ,మాజీ సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



దేవరుప్పుల జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం దేవరుప్పుల మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహమ్మద్ అశ్వక్ అహ్మద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మేనక పౌడేల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సృజన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో కళావతి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ బిజెపి ఆధ్వర్యంలో బస్వ భాస్కర్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయితీ కార్యాలయాలలో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు యువజన సంఘాల నాయకులు ప్రముఖులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం దేశానికి అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగ అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు, ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకునే రోజు అని అన్నారు.

# విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమ వంతు సహకారం అందజేత

## - 40వేల విలువ గల వాటర్ ప్యూరిఫైడ్ అందజేత




నెల్లికుదురు జనవరి 26 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మునిగిలవీడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గతంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఉప్పు దేవేందర్, మాజీ వార్డు సభ్యులు బైస రమేష్ లు విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు తమ వంతు సహకారం అందించాలనే సంకల్పంతో విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించేందుకు రూ 40 వేల రూపాయల విలువగల వాటర్ ప్యూరిఫైడ్ (నీటి శుద్ధి యంత్రం) ను పాఠశాలలో ఏర్పాటు చేసి. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొనిస్థానిక సర్పంచ్ బొల్లికొండ చైతన్య నాగరాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని అందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్మనబోయిన మల్లయ్య యాదవ్, వార్డు సభ్యులు పాపారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఉద్యోగులుగా కొడకండ్ల ఎస్సై, ఏవో





కొడకండ్ల,జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) వివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉద్యోగుల అవార్డును సోమవారం కొడకండ్ల ఎస్సై చింతారాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ రెడ్డి లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికకు ఘనసన్మానం





నల్లబెల్లి జనవరి 26 సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన రామిని అర్చన వెంకటేష్ దంపతుల పెద్ద కుమార్తె స్నేహిత ఇటీవల జిల్లా స్థాయి రగ్బీ క్రీడలో రానుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన స్నేహితులు నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతోపాటు మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు గుప్తా నగదు పారుతోషికాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు మురికి రవీందర్ యువజన సంఘం అధ్యక్షులు రాముని సంతోష్. గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా. పురాం. సతీష్ పుల్లూరి శివప్రసాద్. రామిని చంద్రమౌళి అరుణ. వెంకటేష్ తదితరులు పాల్గొని ఆ బాలికకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు దేశస్థాయి అంతర్జాతీయ స్థాయికి క్రీడల్లో ఎదిగి ఉన్న ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు శుభాకాంక్షలు తెలియజేశారు.

బిజెపి ఆధ్వర్యంలో : మండల కేంద్రానికి చెందిన రామిని స్నేహిత రగిబీ క్రీడలో రానుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా నల్లబెల్లి మండల బిజెపి శ్రేణులు సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ మాట్లాడుతూ. పాఠశాల స్థాయి నుండి క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎదిగిన స్నేహిత మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట జనవరి 26 మేజర్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలో చెన్నారావుపేట గ్రామ తొలి మహిళ గ్రామ సర్పంచ్ కంది శ్వేతా క్రిష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంది శ్వేతా కృష్ణ చైతన్య జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, గ్రామపంచాయతీ ఆవరణంలో మాట్లాడుతూ మన రాజ్యాంగం మనకు ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం , లౌకికవాదం మరియు సోదరభావం అనే మహత్తర విలువలే భారతదేశ గొప్పతనానికి ప్రతీకలు. త్యాగాల పునాదులపై నిలిచిన ఈ దేశం, ఐకమత్యంతో బలంగా ముందుకు కొనసాగుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది. దేశభక్తితో మన ప్రతి అడుగు. దేశ అభివృద్ధికి దోహదపడాలని కోరుకుంటూ గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గము, గ్రామ పెద్దలు వివిధ పార్టీల రాజకీయ నాయకులు, యూత్ నాయకులు, గ్రామపంచాయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

## - పతాక ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్






చెన్నారావుపేట జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పతాక ఆవిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు..భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఈర్యా నాయక్ మల్లా రెడ్డి మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాదరపు ప్రతాప్ రెడ్డి మజ్జిక రాంబాబు అమీరొద్దీన్ మార్కెట్ డైరెక్టర్లు కోరె కుమార స్వామి చీర అశోక్ జోరు వీరయ్య గౌడ్ కుండే కుమార స్వామి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు, అబ్బులు నాయక్, ఉప సర్పంచ్ దొంతి శ్రీను, వార్డు సభ్యులు విజయ్, లక్క రాజు, మాచర్ల ఎల్ల గౌడ్,రాజు,రమేష్,చిరంజీవి,అబ్బులు, యువజన కాంగ్రెస్ నాయకులు వనపర్తి శోభన్ దితరులు పాల్గొన్నారు ..

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కేసముద్రం,జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపల్



కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీఓ క్రాంతి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై క్రాంతి కిరణ్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, కేసముద్రం పిహెచ్సిలో డాక్టర్ నంబీ కిషోర్, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కాలేరు యాదగిరి,శ్రీ వివేకావర్ధిని హైస్కూల్ లో కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్, మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు డాక్టర్ నజీర్ అహ్మద్, మోడల్ స్కూల్ ల్లో ప్రిన్సిపాల్ పరిమీ నవీన్, వివిధ గ్రామాల్లో సర్పంచ్ లు, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించా రు.

# నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నల్లబెల్లి జనవరి 26 సూర్య మేజర్ న్యూస్ : నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై గోవర్ధన్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో 11 మంది సభ్యుల రాజ్యాంగ అంకురార్పణకు రంగం సిద్ధం చేసిన దానిలో ముఖ్య భూమికను పోషించారు అని అన్నారు .దేశానికి స్వాతంత్రం రాకముందు వ్యక్తిగత నిర్ణయాలతో సమాజాన్ని నడిపే వారని భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత రాజ్యాంగం కల్పించిన హక్కుల నిర్ణయాలతో సమాజం నడుస్తుందని హక్కుల పరిరక్షణలో రాజ్యాంగ ఉల్లంఘన జరగకుండా బిఆర్ అంబేద్కర్ సారధ్యంలో మానవ మనుగడకు జీవన శైలిని పెంపొందించడం కోసం స్వేచ్ఛ స్వాతంత్రం హక్కుల విధివిధానాల రూపకల్పన ఆమోగ్య యోగమై నేడు శాంతిభద్రతలను రక్షింపబడుతుందని ఆయన తెలియజేశారు. చట్టాల రూపకల్పన మౌలిక సదుపాయాల కల్పన అందరికీ సమాన ఫలాలు అందడంలో రాజ్యాంగం రూపకల్పన చేసినట్లు ఆయన తెలియజేశారు. పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి

## – పులకరించిన అర్పనపల్లి





కేసముద్రం, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని తాను పుట్టిన గ్రామం అర్పణపల్లిలో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారు వేం నరేందర్ రెడ్డి గ్రామ ప్రజలు, విద్యార్థులతో పాల్గొన్నారు. అంత గొప్పస్థాయిలో ఉండి క్షణం తీరిక లేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ అమ్మలాంటి తన జన్మభూమిలో కుటుంబ సభ్యులు, కుటుంబ సభ్యుల లాంటి గ్రామస్తులతో కలిసి నిరాడంబరంగా, సాదాసీదాగా తమలో ఒకరిగా జెండా పండుగలో పాల్గొన్న వేం నరేందర్ రెడ్డిని చూసిన అర్పనపల్లి ప్రజానీకం మురిసిపో యారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మిఠాయి పంపిణీ

## - బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్



దేవరుప్పుల జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హరిజన కాలనీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ పాల్గొని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు అందజేసి మిఠాయి పంపిణీ చేసి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏల సుందర్ మాట్లాడుతూ అన్నిరకాల వివక్షతలకు దూరంగా, దేశ ప్రజలందరూ సమానత్వ భావనతో జీవిస్తూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, భారత సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్మద ఉపాధ్యాయురాలు వార్డు సభ్యులు కారుపోతుల సందీప్ గౌడ్ దరావత్ బలరాం ఏఏపిసి చైర్మన్ కారుపోతుల భద్రమ్మ పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ నీలారపు వేణు యాదవ్ పలుసం నర్సింహ యువజన నాయకులు దూలం నరేష్ నాతి శ్రీను రసాల చరణ్ ఆలకుంట్ల మహేష్ కారుపోతుల వెంకటేష్ నీలారపు శ్రీకాంత్ సుంకరబోయిన ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కబడ్డీ పోటీలు

## - విజేతలుగా నిలిచిన కోడిపుంజులు టీం
## - బహుమతులను అందజేసిన సర్పంచ్ సదువళి



కాటారం రూరల్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: కీర్తిశేషులు తొట్ల రాజయ్య స్మార్తకర్థం కాటారం మండలం గారెపెల్లి లో కబడ్డీ ప్రీమియర్ లీగ్ మ్యాచ్లను నిర్వహించారు. ఆదివారం, సోమవారం కబడ్డీ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ల ముగింపు సమావేశానికి కాటారం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తిరుమల, సర్పంచ్ సదవళి ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ సదవలి మాట్లాడుతూ మండల కేంద్రమైన కాటారంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తే ప్రజలకు, క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీని ద్వారా వ్యాయామం, క్రీడలకు ఉపయోగపడుతుందని తెలిపారు. క్రీడా మైదానం



ఏర్పాటు కు సర్పంచ్ గా తన వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించిన కబడ్డీ ప్రీమియర్ లీగ్ మ్యాచ్లో మొదటి విజేతగా నిలిచిన కోడిపుంజుల టీముకు, రెండవ విజేతల నిలిచిన కాటారం కింగ్స్ టీంకు, మూడో విజేతగా నిలిచిన ఆదర్శ టీమ్ కు, నాలుగో విజేతగా నిలిచిన డాక్టర్ టీం కు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, సీనియర్ కబడ్డీ ప్లేయర్ మార్క రామ్ గౌడ్, మంథని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, ఉప సర్పంచ్ కొండ గొర్ల బానయ్య, వార్డు సభ్యులు పసుల మొగిలి, మంత్రి సునీల్, చీమల రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

### - 10 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం
### - పరారీలో హమాలీ

గీసుగొండ జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య)గంజాయి సేవిస్తున్న వ్యక్తిని గీసుగొండ పోలీసులు పట్టుకున్నారు. సీఐ విశ్వేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఎస్ఐ కుమార్ తన సిబ్బందితో కలిసి వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ కట్టమల్లన్న ఆలయం వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పోలీసులను గమనించిన గొర్రెకుంటకు చెందిన ఆటో డ్రైవర్ బండారి క్రాంతి కుమార్ (32) అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు.అనుమానం కలగడంతో పోలీసులు అతడిని పట్టుకొని తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న 10 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది.విచారణలో గంజాయిని తిలక్ అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసినట్లు క్రాంతి కుమార్ పోలీసులకు తెలిపారు.బీహార్ కు చెందిన తిలక్ ప్రస్తుతం ఎన్టీఆర్ నగర్ లోని మిర్చి మిల్లుల్లో హమాలీగా పని చేస్తున్నాడని,గంజాయి సేవించేందుకు అక్కడికి వచ్చినట్లు వెల్లడించాడు.కాగా తిలక్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.క్రాంతి కుమార్ పై గతంలో దొంగతనం కేసులు ఉన్నట్లు సీఐ వెల్లడించారు.ఎవరైనా ఎటువంటి మత్తు పదార్థాలను కలిగియున్న,రవాణా,ఉత్పత్తి చేసిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఎవరైనా మత్తు పదార్థాల్ని కలిగిఉన్న,అమ్మిన సేవించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

# గుండ్లగడ్డ క్రిష్ణ బావి వద్ద ఘనంగా 77 గణతంత్ర దినోత్సవం

## - ముఖ్య అతిథిగా దుబాయ్ శ్రీనివాస్







జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 26 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలోని గుండ్ల గడ్డ కృష్టభాయి వద్ద 77 గణతంత్ర దినోత్సవశీ ఘనంగా నర్వహీచారు శ్రీ గణపతి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. వార్డు అతిథులుగా సమ్మద్, అన్వర్, భాను, నరేష్,త్రియంబకేష్,నవీన్ కుమార్, బాలాజీ, లింగమూర్తి, సత్తయ్య. మహిళలు,పిల్లలు, పెద్దలు, పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఆధ్వర్యంలో త్రివర్ణ పథకావిష్కరణ



వెంకటాపూర్ (రామప్ప)జనవరి 26 మెజర్ న్యూస్ సూర్య: మండలంలోని పాలంపేట గ్రామంలో గల జర్నలిస్టుకాలనీ వద్ద 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.. రామప్ప జర్నలిస్టు సొసైటీ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి శివ జండా పథకాన్ని ఎగరవేసి మాట్లాడుతూ. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్రదినోత్స వాన్ని జరుపుకోవడం అందరూ రాజ్యాంగ స్ఫూర్తిగాఅనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రంగిశెట్టి రాజేందర్, కేతిరి బిక్షపతి, ఆకుల రామకృష్ణ, బానోత్ యోగి, గట్టు ప్రశాంత్, దండేపల్లి సారంగం, సామల విక్రమ్ ఎనగందుల శంకర్, ఆలుగొండ రమేష్ దేశిని వినీల్ మామిండ్ల సంపత్, రవిరాజా రమేష్, కందికొండ అశోక్, గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

- ఎంఈఓ కాలేరు యాదగిరి..
- ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య...
- ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్...
- గ్రామస్తులచే పాఠశాలకు రూ. లక్ష విలువైన వస్తువులు బహుకరణ..



కేసముద్రం,జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. కేసముద్రం మండలం,రంగాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోపాల శ్రీధర్ ఆధ్వర్యంలో 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఎంఈఓ కాలేరు యాదగిరి హాజరై మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలను కాపాడు కోవడం మన అందరి బాధ్యత అని, ప్రజలందరూ తప్పనిసరిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య దొరుకుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు దాతలు తమ వంతు సహాయం సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం ఉంచి విద్యార్థులందరినీ తమ పాఠశాలలోనే చేర్పించి విద్యార్థి సర్వతోముఖాభి వృద్ధికి సహకరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ కోరారు. ఈ సందర్భంగా రంగాపురం గ్రామానికి చెందిన కందునూరి మహేష్, వెంకటేష్ పాఠశాలలోని పిల్లలం దరికీ రూ.15 విలువైన స్పోర్ట్స్ టీ షర్ట్స్ అందజేయగా అంకూస్ అలీ రూ.15 వేల విలువైన స్కూల్ బ్యాగులు, రావుల యాకయ్య రూ. 10 విలువైన బీరువా, మధ్యాహ్న భోజన పథకానికి రూ. 3 స్టీల్ ప్లేట్లు, అంగన్వాడి కేంద్రాలకు రూ. 5 వేల విలువైన కుర్చీలు బహుకరించారు. కేసముద్రం గ్రామానికి చెందిన గోపాల చారి రూ. 15 వేల విలువైన జాతీయ నాయకుల చిత్రపటాలు, మాలోతు శ్రీనివాస్ రూ. 5 వేల విలువైన టై బెల్టులు, ధరావత్ హర్య నాయక్ రూ.5 వేల విలువైన కుర్చీలు పాఠశాలకు బహుకరించగా రూ. 2 వేల విలువైన వస్తువులు పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ కందునూరి భారతమ్మ, ఉప సర్పంచ్ మాలోత్ జనార్ధన్, వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు రవి, రమేష్, షాహిదా బేగం, సరిత, వోమ సంతోష్, కృష్ణమూర్తి, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులకు పాల్గొన్నారు.



# నర్సంపేట ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నర్సంపేట జనవరి 26, సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట పట్టణంలోని డివిజన్ ప్రెస్ క్లబ్ లో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సీనియర్ పాత్రికేయులు ఉగ్గిడి శివుడు కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభించగా, గత ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు కామగోని శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.77 వ గణతంత్ర దినోత్సవము నర్సంపేట ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా, సహకరించిన జర్నలిస్ట్ మిత్రులకు కృతజ్ఞతలు .ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కారుపోతుల విజయ్ కుమార్, దీకొండ తిరుమల్, పొన్నగంటి స్వామి, సత్య కుమార్, వడ్లకొండ పవిత్రన్,గట్ల అమర్, పిట్టల కుమారస్వామి,బుర్ర వేణు గౌడ్, మహాదేవుని జగదీష్, వడ్లకొండ రాజ్ కుమార్, ఆకారపు స్వామి, కామిశెట్టి రంజిత్, ముత్తోజు కిరణ్, ఆకారపు మోహన్, మైలగాని సందేశ్, మహమ్మద్ ఇబ్రహీం, పోశాల రాంబాబు, జూలూరి నరేష్, జనగాం ప్రవీణ్ కుమార్, ఈదుల కృష్ణ, , బుద్ధరత్నం, పెండ్యాల రమేష్, ఇమ్రాన్, రానా, సునీల్, నితీష్ పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- వాడవాడల రేపరేపాలాడిన ముివ్వన్నెల జాతీయ జెండాలు





గార్ల, 26 జనవరి సూర్య (మేజర్ న్యూస్) మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత బీ ఆర్ అంబేద్కర్ భవన్, ప్రభుత్వ, ప్రవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, రాజకీయ పార్టీలలో 77వ, ఘనతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడల్లో మువన్నెల జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ఈ సందర్భంగా బిస్కెట్స్, చాక్లెట్స్ పంచిపెట్టారు.

# విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాస్ ల పంపిణీ



ఇనుగుర్తి, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): గణతంత్ర దినోత్సవం సందర్భంగా చీన్య తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన స్టీల్ ప్లేట్లు మరియు గ్లాస్ లను స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ కవిత సురేందర్, దేశ్యా నాయక్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లాలు తండా ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ



ఇనుగుర్తి, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇనుగుర్తి మండలంలోని లాలు తండా గ్రామ సర్పంచ్ భూక్య లక్ష్మీ వెంకన్న తన సొంత ఖర్చులతో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 7000/- రూపాయల విలువ గల సౌండ్ సిస్టం (మైక్ సెట్ )ను బహుకరించారు. ఉపాధ్యాయుల అంకిత భావం, విద్యార్థుల విద్య అభివృద్ధిని గమనించిన సర్పంచ్ భూక్య లక్ష్మీ వెంకన్న విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రోత్సహించి మైక్ సెట్ ను బహుకరించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోరిగం రాములు, వేణు,విద్యార్థులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత రాజు, వార్డు సభ్యులు జీవన్ మరియు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెద్దవంగర: జనవరి 26;(సూర్య న్యూస్); పెద్దవంగర మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య జెండావిష్కరణ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు అన్ని వర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంబేద్కర్ ఆశాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుంపల సమ్మయ్య, సలిదండి సుధాకర్, జ్ఞానేశ్వర చారి, ధారావత్ బీమా, జాటోత్ పూల్ సింగ్, చింతల భాస్కర్,ఆరుట్ల వెంకటరెడ్డి, కృష్ణమూర్తి, దుంపల వేణు, గద్దల వెంకన్న, చిలుక బిక్షపతి, అనపురం రాజు, రాపాక రాములమ్మ, ఇమ్మడి వెంకన్న, ఎండి హాఫిజ్, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మహిళ మృతి



గార్ల, 26 జనవరి సూర్య (మేజర్ న్యూస్) మండల కేంద్రం జీవంజిపల్లి వీధికి చెందిన కీ"శే" సిరిపంగి వీరయ్య-వీరమ్మ ల పెద్ద కొడుకు రాములు భార్య కమలమ్మ (68) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ.. ఈ రోజు (సోమవారం-26 జనవరి 2026) ఉదయం 10:30 గంటలకు స్థానిక వారి స్వగృహంలో కను మూశారు. మృతురాలుకు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు కాగా ఇద్దరు కొడుకులు, కూతురు మృతి చెందారు. వారి మరణాన్ని గుర్తు చేసుకుంటూ.. మనో వేధనతో.. కమలమ్మ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ బానోత్ పార్వతి హతీరామ్ నాయక్, సొసైటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లమూడి దుర్గా ప్రసాద్, గ్రామ పెద్ద గిన్నారపు సీతారాములు సందర్శించి, ఆ కుటుంబాన్ని ఓదార్చారు.

# ఊరు వాడ రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## - ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు






దంతాలపల్లి,జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): ఎందరో మహానుభావుల కృషి ఫలితంగా భారత రాజ్యాంగం నిర్మించబడిందని,రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని,దేశానికి స్వాతంత్రాన్ని అందించి దేశాన్ని పరిపాలించుకోవడానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పలువురు వక్తలు అన్నారు.సోమవారం మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ,ప్రైవేటు,వివిధ పార్టీల కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం చేశారని, అలాంటి త్యాగమూర్తుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధి కోసం పని చేద్దామని యువతకు పిలుపునిచ్చారు.తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ,స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై పిల్లల రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పాఠశాలలలో,యువజన సంఘాల అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కిరాణా వర్తక సంఘంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - జాతీయ జెండా ఎగురవేసిన వర్తక సంఘం ప్రెసిడెంట్ సోమ రత్న శేఖర్







మహబూబాబాద్ టౌన్, జనవరి 26, మేజర్ న్యూస్(సూర్య): కిరాణం మరియు వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సోమ రత్న శేఖర్ హాజరై జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం ఏర్పాటు చేసుకున్న మీటింగ్ హాల్ లో మాట్లాడుతూ ఎందరో మహానుభావుల కృషి ఫలితంగా భారత రాజ్యాంగం నిర్మించబడిందని,రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని,దేశానికి స్వాతంత్రాన్ని అందించి దేశాన్ని పరిపాలించుకోవడానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పలువురు వక్తలు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బద్రీనాథ్ కోశాధికారి మధు రెడ్డి మరియు ఓలం విద్యాసాగర్, కర్లపాటి నారాయణమూర్తి, ఇమ్మడి కృష్ణుడు. చిదిరాల ఉమశంకర్ మరియు కిరాణా వర్తక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కొబల్ తండా గ్రామపంచాయతీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## – విద్యార్థులకు పుస్తకాలు బ్యాగుల పంపిణీ



గూడూరు జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని కొబల్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొబల్ తండా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రగతి మార్గ్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ శ్రీ ఎల్. సంగీత్ చౌహన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బోడ కవిత భాస్కర్ ఉప సర్పంచ్ ఎల్ లా వుద్యా బాలాజీ చౌహన్ లు బడి పిల్లలకు పుస్తకాలు స్కూల్ బ్యాగుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోస్కూల్ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# బిఎన్ఆర్కేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు



బచ్చన్నపేట జనవరి మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు కొల్లూరు రవి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా నే కేంద్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన 1996 చట్టం ద్వారా కార్మికులకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉపాధ్యక్షులు ఇరుగు మహేందర్, ప్రధాన కార్యదర్శి గంధమల్ల నరేష్, సహాయ కార్యదర్శి అల్వాల రాజు, కోశాధికారి కుక్కుడాల పాండురంగం, ఆర్గనైజర్ గుడ్ల మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు నాగయ్య, గర్నపల్లి కేశయ్య, రాగిర్ సిద్ధులు, అల్వాల ఉప్పలయ్య, రాసూరి రాములు, మధు రెడ్డి చెప్పాలా, బాలయ్య, మల్లయ్య, రాగిరి లక్ష్మియ్య, నర్సయ్య, నరసయ్య పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## – తహసిల్దార్ రమేష్ బాబు, ఎస్ ఐ సురేష్



నర్సింహులపేట జనవరి 26 సూర్య మేజర్ న్యూస్. ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు తహసిల్దార్ రమేష్ బాబు,ఎస్ఐ మాలోత్ సురేష్. తహసిల్దార్ కార్యాలయంలో రమేష్ బాబు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సురేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాధిక,పశు వైద్యశాలలో డాక్టర్ సౌమ్య, వివిధ గ్రామాలతోపాటు ప్రభుత్వ, ప్రవేట్, కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందినప్పటికీ 1950 జనవరి 26న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ రూపొందించిన రాజ్యాంగం అమల్లోకి రావడంతో భారతదేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మారిందని వారు అన్నారు.అందుకే జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దారు సుధాకర్ నాయక్, సూపర్డెంట్ పాషా, ఆర్ ఐ అఖిల్, కార్యాలయ సిబ్బంది, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ వెంకన్న, బాలాజీ, కానిస్టేబుల్స్ మరియు వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఎగురవేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి
- రాజ్యాంగాన్ని మార్చడానికి బిజెపి కుట్రలు




మహబూబాబాద్ టౌన్, జనవరి 26, మేజర్ న్యూస్(సూర్య): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ వద్ద నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం ఏర్పాటు చేసుకున్న సభలో మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఫలాలను బిజెపి ప్రజలకు అందనీయడం లేదన్నారు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు కార్పొరేట్ శక్తులతో కలిసి బిజెపి చేస్తుందన్నారు దేశంలో ఫాసిస్టు పాలన అంతమొందించేందుకు ప్రజలందరూ ఏకం కావాలన్నారు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు పై ప్రజలంతా పోరాడాలని బీజేపీపై సిపిఐ కమ్యూనిస్టుల పోరాటం ఆగదన్నారు మోడీ నీ గద్దె దించే వరకు ప్రజలు ముందుకు సాగాలన్నారు ఈ సందర్భంగా రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మరియు పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి తండా సందీప్ వీరవెల్లి రవి వెలుగు శ్రవణ్ నర్రా శ్రావణ్ కేదాసు రమేష్ మేక వీరన్న ఆబోతు అశోక్ ఎండి ఫాతిమా జనగం ప్రవీణ్ వంకాయలపాటి చిరంజీవి ఎండి మహమూద్ నాగేల్లి యాకమ్మ తోట రాజకుమారి చిదిరాల జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలోనే రైతుకు పనిముట్లు

- వచ్చే ఏప్రిల్ వరకు రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు
- భూమిలేని పట్టణ ప్రజలకు 72గజాలతో ఇండ్లు
- రాష్ట్ర రెవెన్యూ, గృహ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



మరిపెడ,జనవరి 26,మేజర్ న్యూస్(సూర్య):నాటి ప్రభుత్వం కేవలం రైతు బంధు ఇచ్చి చేతులు దులుపుకుందని,కానీ ప్రజాపాలనలో రైతు భరోసా,బోనస్ అందిస్తూనే వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ పై రైతులకు అందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రైతులకు రూ. 3. 16కోట్ల విలువ చేసే రైతు పనిముట్లను అందించామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యంత్రాలను క్రమం తప్పకుండా దఫాల వారీగా అందజేస్తామన్నారు. సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నుంచి అర్హులైన వారికి మంజూరైన రైతు సబ్సీడీ యంత్రాలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ తో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజాప్రభుత్వం రావాలని,ప్రజా ప్రభుత్వం వస్తేనే రైతన్నల కష్టాలు తీరతాయని,రైతులను ఇబ్బంది పెట్టిన బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి రైతులకు మేలు చేసే ప్రజాప్రభుత్వాన్ని బలపర్చారన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రైతుల పాలిట గుదిబండగా మారిన ధరణిని బంగాళాఖాతంలో వేసి.. భూ భారతి లాంటి రైతు చుట్టం లాంటి చట్టాన్ని తెచ్చి భూ తగాదాల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆ నాటి బీఆర్ఎస్ అధికారంలో ఉండగా వరి వేస్తే ఉరి అని చెప్పిందని,కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలు పండిస్తే బోనస్ వేస్తామని చెప్పి క్రమం తప్పకుండా బోనస్ వేస్తున్నామన్నారు. ప్రజా హిత సంక్షేమం.. ప్రజల సుభిక్షం కోసం ఇప్పటికే నిరుపేదలకు సన్నబియ్యం,200యూనిట్ల ఉచిత కరెంటు, విద్యార్థులకు కాస్మొటిక్ మెస్ ఛార్జిలు పెంపు,ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలు, రాష్ట్రంలో సుమారు 26లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత పాలకులు పదేళ్లు అధికారంలో ఉన్నా రుణమాఫీ చేయకుండా రైతన్నలను అరిగోస పెట్టారన్నారు. డబుల్ బెడ్రూంలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారన్నారు. స్థలంలేని నిరుపేదలకు శుభవార్త..వచ్చే ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని,అంతే కాకుండా ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామన్నారు. పట్టణ ప్రాంతాల్లో కొంత మందికి ఇండ్ల స్థలాలు లేని అర్హులైన పేదవారికి 72గజాల చొప్పున కేటాయించే మహత్తరమైన కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించాలన్నారు. ప్రజలకు అన్ని విధాలా మేలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో తప్పకుండా గెలిపించాలని కోరారు. కాగా రైతులకు సబ్సిడిపై యంత్రాను క్రమం తప్పకుండా అందజేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి సరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్,యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధాకర్ నాయక్,మార్కెట్ వైస్ ఛైర్మన్ ఐలమల్లు, అధికారులు ఏడీఏ విజయ్ చంద్రా,మరిపెడ ఏవో వీరాసింగ్,తహసీల్దార్ కృష్ణవేణి,ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఎంపీవో సోమ్లాల్,కమిషనర్ విజయానంద్,నాయకులు బానోత్ రాంలాల్,గంధసిరి అంబరీష,కాలం రవీందర్ రెడ్డి,అఫ్జల్,సురబోయిన ఉప్పలయ్య,బోర గంగయ్య, లక్ష్మీపతి,గుండగాని వెంకన్న,గంధసిరి భిక్షపతి, కుడితి నరసింహా రెడ్డి, ముదిరెడ్డి నరేష్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్, ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్, భూక్యా వెంకన్న, బుర్ర నవీన్ యాదవ్, వాంకుడోత్ రవి,తేజవత్ నెహ్రూ నాయక్,అక్కినపెల్లి వెంకట సాయి,నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





గూడూరు జనవరి 26 మేజర్ న్యూస్( సూర్య ): గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు గూడూరు మండల ఎమ్మార్వో నాగ భవాని త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయం లో మూడు రంగుల జెండాను ఆవిష్కరించిన గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలు నాయక్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంటి స్వామి గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ గూడూరు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గూడూరు గ్రామ పంచాయతీ కార్యవర్గం సిబ్బంది. మండల నాయకులు పాల్గొన్నారు.

# నూతన పాలక వర్గాల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు









దంతాలపల్లి, జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో నూతన సర్పంచ్ లు ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామస్తులతో కలసి సోమవారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వివిధ గ్రామాల సర్పంచులు ఆగాపేట - కొత్త యాకయ్య,బీరిశెట్టిగూడెం-జెట్టి మహేశ్వరి - అజాద్ చంద్రశేఖర్,బొడ్లాడ-బొడ్డుపల్లి వెంకన్న,దంతాలపల్లి- పొన్నోటి బాలాజీ,దాట్ల- కొమ్మినేని మంజుల - రవీందర్,దొనకొండ-ఆవుల శ్రావణి - సురేష్,గున్నేపల్లి-పొన్నాల ప్రణవి- ఉమేష్ రెడ్డి కుమ్మరికుంట్ల- కారుపోతుల సాయిదుర్గ - అనిల్,నిదానపురం-పూజారి రేణుక- జనార్దన్,పెద్దముప్పారం-కందిమల్ల భరత్ బాబు,రామానుజపురం - అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి,లక్ష్మీపురం నల్ల ఆంజనేయులు,రామవరం - దైద సుమలత - వెంకన్న,రేపోని- బేతమల్ల జయరాజు,వేములపల్లి- గుమ్మడవెల్లి రవి,వాల్య తండా- గూగులోతు చంద్రావతి,తూర్పుతండా - గూగులోతు పోట్యా నాయక్,దుబ్బతండ - గూగులోతు మంగిలాల్ నాయక్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

- విబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి
- ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభం వంటిదని,దీనిని బలహీనపరచడం దేశాభివృద్ధికి ఏ మాత్రం మంచిది కాదు..
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- కుడా చైర్మన్, జిల్లా పిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి





ఆత్మకూరు జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా ఏఐసీసీ ,టి పిసిసి ఆదేశాల మేరకు సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....విబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి అని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజావ్యతిరేక విధానాలను నిలిపివేసి, పేదల పక్షాన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పనులకు సంబంధించి వేతనాలు 100% కేంద్రం నుండి వచ్చేవని ఇప్పుడు కేంద్రం 60 శాతం భరిస్తే, మిగతా 40% భారం రాష్ట్ర ప్రభుత్వాలపై పడుతుందన్నారు. ప్రజలకు ఉపాధి హక్కు,పంచాయతీలకు పాలన హక్కులు తిరిగి కల్పించాలని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, ప్రజలకు ఉపాధి హక్కును, ఆహార భద్రత హక్కు ,గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులను తిరిగి కల్పించాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ,గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.కొత్త చట్టంతో సాంకేతిక సమస్యలు ఏర్పడతాయని, కాంట్రాక్టర్ ఆధారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయి అన్నారు.విబీ జీ రామ్ జీ చట్టం ద్వారా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు తగ్గుతాయని, పట్టణాలకు వలసలు పెరిగి.. గ్రామీణ జీవన ప్రమాణాలు తగ్గిపోతాయన్నారు. అలాగే ఇమామ్ ఖాన్ ప్రొవైడ్ చేసిన బహుమతులు పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, పరకాల నియోజకవర్గ సేవా దళ్ అధ్యక్షులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ ,దుద్దిల్ల శ్రీనుబాబు, ఆత్మకూరు ముద్దుబిడ్డ ఏ ఐ పి సి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పర్వతగిరి మహేశ్వరి -రాజు, షబానా- అబ్దుల్ గఫూర్, ఎలుకటి రవి, బూర దేవేంద్ర-రాజేందర్, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు ,మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు ,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు బయ్య కుమార్, ముద్దం కృష్ణంరాజు, ఉప సర్పంచ్లు డాక్టర్ భాష బోయిన పైడి, వివిధ గ్రామాల వార్డు నెంబర్లు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వార్డు మెంబర్లు తనుగుల సందీప్, గుర్రం శ్రీకాంత్, సంగిరెడ్డి శృతి, మంద విజయ, జక్కుల ఉమా, పార్ష రవీందర్, మహిళా సంఘం వివో లు ఆశా కార్యకర్తలు, మహిళలు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## టీఎన్జీవోస్ భవనం పైన ఎగరేసిన జాతీయ జెండా





మహబూబాబాద్ టౌన్, జనవరి 26, మేజర్ న్యూస్(సూర్య): టీఎన్జీవోస్ భవనం నందు జిల్లా జేఏసీ చైర్మన్ మరియు జిల్లా అధ్యక్షులు శ్రీ వడ్డెబోయిన శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అని తెలిపినారు అలాగే వారు చూపించిన మార్గాలను అనుసరించాలని చెప్పి కోరినారు అలాగే ఉద్యోగుల సమస్యలపై నిరంతరం మరియు జిల్లా సంఘాలు ఉద్యోగులకు రావలసిన అన్ని సమస్యలపై త్వరలో పరీక్షించబడతాయని తెలిపినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నాగ బ్రహ్మచారి జిల్లా కోశాధికారి మైస రోహిత్ కుమార్ జన్నారెడ్డి శ్రీనివాస్ కుమార్, ఏ ఎస్ ఓ భాగ్యశ్రీ మరియు అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు

## కన్నుల పండుగ గణతంత్ర దినోత్సవ వేడుకలు





ఇనుగుర్తి, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య):స్వాతంత్ర్యం అనంతరం 1950 జనవరి 26 నుంచి మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అప్పటినుంచి భారత్ ఒక గణతంత్ర దేశంగా అవతరించుకుంది. ఈ చారిత్రాత్మక క్షణం నుంచి ప్రతి యేట జనవరి 26న దేశమంతా గణతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకుంటున్నాము. గణతంత్ర దినోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, సుసంపన్నమైన మన వైవిధ్యంలో ఐక్యతను సాధించాలనే మన గురుతల బాధ్యతను గుర్తుచేసే పవిత్ర దినం. ఇది భారతదేశ ఆత్మను ప్రతిబింబించే జాతీయ పండుగ. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ సుంకరి శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పార్థసారథి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కరుణాకర్, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏఈవో భాస్కర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ సురేష్, ప్రాథమిక పశు వైద్యశాలలో డాక్టర్ రవీందర్, ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ జంగ రూపా రాణి, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ జయశ్రీ జాతీయ పథకాన్ని గొప్పగా ఆవిష్కరించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో, వివిధ పార్టీల కార్యాలయంలో, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, కార్ యూనియన్ ఆధ్వర్యంలో మరియు మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ గ్రామ పార్టీల కార్యాలయాల్లో అధికారులు, వివిధ పార్టీల నాయకులు, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు గణతంత్ర దినోత్సవాన్ని వేడుకల జరుపుకున్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకే పెద్ద పీట
- ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ టౌన్, జనవరి 26, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ నందు వీరబ్రహ్మం గారి మండపం నందు తెలంగాణ ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరలను పంపిణీ సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన 15వేల ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ మహిళా సంక్షేమామే ధ్యేయంగా మన ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తుందని అన్నారు.ముఖ్యంగా నా మహిళ అక్క చెల్లలా కోసం ఇందిరమ్మ క్యాంటీన్ ,ఇందిరమ్మ ఇళ్లు ,ఇందిర మహిళా శక్తి ద్వారా బ్యాంకు లో వడ్డీ లేని రుణాలు ఇలా మహిళా సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు..ఇందిర. మహిళాశక్తి స్వయం సహాయక సంఘాల కోసం పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు...గ్రామీణ మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.కావున రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి మన అభివృద్ధికి కృషిచేయాలని కోరుతున్న ...గత పదేళ్లు గా మన తెలంగాణను అప్పుల కుప్పగా మార్చి మన మున్సిపాలిటీని గత పాలకులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచి ఎన్నికలు వచ్చిందని కల్లిబొల్లి కథలు చెపుతూ ఓట్లు అడుగుతున్నారు.. కావున మహిళా సోదరి మునులకు ఒక్కటే చెపుతున్న మిమ్మల్ని కోటీశ్వరులు చేయాలని చూస్తున్న రేవంత్ సర్కార్ కి అండగా ఉంటారని మన మహిళా శక్తి ఏంటో మున్సిపల్ ఎన్నికల్లో చూపించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆర్డీవో కృష్ణవేణి, ఎమ్మార్వో రాజేశ్వర్, డి ఎం సి విజయ,కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు ,కార్యకర్తలు ,పాల్గొన్నారు.



# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న ఉపేందర్,మండ కేదారి





కమలాపూర్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టర్ స్నేహ శబరిష్ ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంస పత్రాన్ని అందజేశారు. దీనిలో భాగంగా కమలాపూర్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న బండ ఉపేందర్ వృత్తిపరంగా అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ ఉద్యోగిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. తన సేవలు గుర్తించి ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపిక చేసిన అధికారులకు, సహకరించిన తోటి ఉద్యోగులకు ఉపేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రశంస పత్రం మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ప్రజలకు సేవ చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఇది ఒక గొప్ప వరంగా భావిస్తున్నానని అన్నారు. అలాగే ఇదే మండలానికి చెందిన మండ కేదారి ఉత్తమ పైలెట్ గా (శాయంపేట) కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వీరి ఇద్దరిని హనుమకొండ డిఎంహెచ్ఓ అప్పయ్య, 108 ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ పాటి శివకుమార్, హనుమకొండ జిల్లా మేనేజర్ మండల శ్రీనివాస్ అభినందించారు.

# వర్కింగ్ జర్నలిస్టుల మండల కమిటీ ఎన్నిక



శాయంపేట,జనవరి 26,మేజర్ న్యూస్ సూర్య : మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు నూతన కార్యవర్గాన్ని జిల్లా సీనియర్ జర్నలిస్ట్ గన్ను సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా దుంపల మహేందర్ రెడ్డి,అధ్యక్షులుగా సామల సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులుగా మాలోతు దేవ్ సింగ్,ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీధర్, సహాయ కార్యదర్శిగా కొమ్ముల సతీష్ కుమార్,కోశాధికారిగా మంత్రి రమేష్ బాబు (రాజు), ప్రచార కార్యదర్శిగా తుడుం రవీందర్,సలహాదారులుగా మంత్రి వెంకటేశ్వర్లు, నాగభూషణం,తుడుం క్రాంతి కుమార్,కొత్తపల్లి నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా మునుకుంట్ల వేణు,బత్తుల కార్తీక్ ,మామిడి ప్రమోద్ కుమార్, మల్లికార్జున్, వేణులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ముందుండి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





భీమదేవరపల్లి, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం, ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజు, వంగర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ దివ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏవో పద్మ, ఎంఈఓ కార్యాలయంలో సునీత రాణి, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ స్వరూప జాతీయ జెండాను ఆవిష్కరించారు.అలాగే ముల్కనూర్ కో–ఆపరేటివ్ రూరల్ బ్యాంక్?లో సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఆలయ ఈవో కిషన్ రావు, భరతమాత మండల సమాఖ్యలో ఏపిఎం వేణు, వంగర గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఎస్ఓ జ్యోతి, ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి జెండా ఆవిష్కరణ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం కోసం త్యాగమూర్తులు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 77 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- రాజ్యాంగాన్ని గౌరవించాలి
- బచ్చన్నపేట ఎమ్మార్వో పరిగే హుస్సేన్, ఎస్ఐ ఎస్కె హమీద్






బచ్చన్నపేట జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) భారతదేశ పౌరులు ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని రాజ్యాంగాన్ని గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని బచ్చన్నపేట మండల తహసిల్దార్ పరిగే హుస్సేన్, మరియు ఎస్సై ఎస్కే హమీద్ అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ లో 77వ గణతంత్ర దినోత్సవ జెండా ఎగరవేసిన తాసిల్దార్ హుస్సేన్ ఎస్సై ఎస్.కె హమీద్ తో పాటు గ్రామపంచాయతీ సర్పంచ్ అల్వాల నరసింహారావు. ఎంపీడీవో మమతా భాయ్. ఏపిఎం రవి. పిఏసిఎస్సి సీఈవో కోరినల్ శ్రీ. వెటర్నరీ హాస్పిటల్ రామారావు. పీఏసీ సూపర్డెంట్ శ్రీనివాస్. టిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధమల నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడూరి మహాత్మాచారి,వివిధ పార్టీల నాయకులు ఆటో. రిక్షా. ట్రాక్టర్. హమాలి. వివిధ సంఘాల నాయకులు వారి వారి కార్యాలయాల ముందు జాతీయ జెండా ఎగరవేశారు.

# స్వేచ్ఛ భారత్ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



దంతాలపల్లి, జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామంలో స్వేచ్ఛ భారత్ యూత్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్వేచ్ఛ భారత్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు మోర రమేష్, మద్దిరాల పర్శరాములు అధ్యక్షులు మోర రవి, ఉపాధ్యక్షులు,మద్దిరాల ఉదయ్, ప్రధాన కార్యదర్శి మద్దిరాల లక్ష్మణ్,సహాయ కార్యదర్శి ధర్మారాపు మహేష్, గౌరవ అధ్యక్షులు ధర్మారాపు పరశురాములు,కార్యవర్గ సభ్యులు మద్దిరాల సత్తయ్య,బుర్ర చంద్రయ్య,మోర ఉప్పలయ్య,బుర్ర వెంకన్న,బుర్ర సత్తయ్య, సోమయ్య,ధర్మారపు సోమయ్య,ఉదయ్,సిద్దు,గౌతమ్ సాయి పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం



నర్సంపేట జనవరి 26, సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగ గణతంత్ర దినోత్సవ వేడుకలు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి రాజ్యాంగం స్వేచ్ఛతో పాటుప్రతి పౌరుడికి న్యాయం, సమానత్వం, గౌరవం కల్పించిందని గుర్తుచేస్తూ, ప్రజాస్వామిక, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, సార్వభౌమ దేశంగా భారతదేశం ప్రగతి పథంలో దూసుకెళ్లాలని అన్నారు,అందుకు ఆధారమైన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26 న దేశ ప్రజలందరికీ గొప్ప పండుగ అని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం, సమ్మిళిత అభివృద్ధిని వేగవంతం చేయడం, జాతీయోద్యమ నాయకులు, రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ, ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.రాజ్యాంగ నిర్మాతల దార్శనికతకు, గణతంత్రాన్ని తీర్చిదిద్దిన త్యాగమూర్తులకు ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నివాళులర్పిస్తూ, యోధుల ఆకాంక్షలకు అనుగుణంగా దేశ సేవకు పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, జూలూరి మనీష్ గౌడ్, బాల్నే జగన్,పంజాల శ్రీరామ్, కుంభం కోమల్ రెడ్డి, గంగిడి మహేందర్ రెడ్డి, కొంపల్లి రాజు పొదిళ్ల రామచందర్, దుగ్యాల సమ్మయ్య , మల్యాల సాంబమూర్తి,మల్యాల వంశీ, పోనుగోటి రవీంద్ర చారి,నూనె రంజిత్, వఞ ఎంపీటీసీ భాషబోయిన రాజు, జరుపుల వీరన్న,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత,మహిళా మోర్చా నాయకురాలు మార్తా సంధ్యరాణి, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజ్ కుమార్,బట్టు మదన్, కార్యదర్శులు చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్, మాస్ శివ, అశోక్, కార్యదర్శి తౌటం నిశాంత్, ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రాజేందర్, బొంతరబోయిన రమేష్, శోభన్,రవి యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్,చిలువేరు అన్వేష్, కుసుమ భవాని శంకర్, ఆడెపు చంద్ర శేఖర్, కళ్యాణ్, మరియు జిల్లా నాయకులు పట్టణ నాయకులు,యువమోర్చా నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



## స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు కళ్లెం రమేష్



బచ్చన్నపేట జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు తెలంగాణ కళాకారుని కళ్లెం శైలజ రమేష్ అంగన్వాడి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నప్పటినుండే చదువుతోపాటు రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని విద్యార్థులకు పాఠశాల టీచర్లు నేర్పాలని నేటి బాలలే రేపటి పౌరులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాములమ్మ. అంగన్వాడి టీచర్లు కంత్రి బాలలక్ష్మి. గుడి కందుల అలివేల. ఆయాలు యావాల దానమ్మ. గుడి కందుల దివ్య. మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి. వీరితోపాటు గాదెపాక మల్లేష్. నిమ్మ కరుణాకర్ రెడ్డి. బెజగం నరేష్. గిరబోయిన సంపత్. కళ్లెం వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## హౌస్‌బుజురుగులో మెగా రక్తదాన శిబిరం

### - కుడా చైర్మన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి





ఆత్మకూరు జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజురుగు గ్రామంలో అంతర్జాతీయ అహ్మదీయ ముస్లిం జమాత్ యువకుల సమితి ఆధ్వర్యంలో హౌజుబుజుర్గులో మహా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుడా చైర్మన్ డిసిసి అధ్యక్షులు హన్మకొండ ఇనగల వెంకట్రాంరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేశామని ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా అహ్మదీయ ముస్లిం జమాత్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ యాకుబ్ అధ్యక్షత వహించగా కురాన్ పఠనముతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ మహ మూద్ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇలా అన్నారు అహమ్మదీయ ముస్లిం జమాత్ ఇలాంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా మానవతా దృక్పథంతో నిర్వహిస్తుందన్నారు. రక్తదానం ప్రాణదానం అంటూ ఒక మనిషి ప్రాణాన్ని కాపాడిన వాడు సమస్త మానవాళిని కాపాడిన వాడు . ఒక మనిషి ప్రాణాన్ని తీసినవాడు సమస్త మానవాళిని చంపినవాడు అగును అన్న కురాన్ యొక్క వాక్యాన్ని వివరించారు. అదే ఉద్దేశంతో తను యువకులలో మానవత విలువలు పెంచాలని సాటి మనిషికి సహాయాన్ని అందించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు . గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తదనంతరం అతిథులు వక్తలు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ రక్తదాన కార్యక్రమంలో 40 నుండి 50 మంది యువకులు పాల్గొని తమ రక్తాన్ని దానం చేశారన్నారు.ఈ కార్యక్రమం చివరిలో కొత్తగా ఎన్నికైన తమ గ్రామ సర్పంచ్ సయ్యద్ మౌలా కు, వార్డు సభ్యులకు తమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా జమాత్ ఇంచార్జ్ మహమ్మద్ ఉస్మాన్ తెలంగాణ రాష్ట్ర జమాత్ ప్రచార ప్రతినిధి అక్బర్, గ్రామ మౌల్వి మష్ హూద్ ,గ్రామ జమాత్ ,అధ్యక్షులు సయ్యద్ వలి , అదేవిధంగా గ్రామ జమాత్ కమిటీ సభ్యులు ముజాహిద్, ఇఫ్తికార్, కరీం, నేమత్, అక్బర్, బషీర్, హజ్రత్, మొహ దిన్, షబ్బీర్, రహీమ్,జావీద్ పాల్గొని విజయవంతం చేశారు.

## ఆత్మకూరు బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

### - బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి





ఆత్మకూరు జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండా ఎగురవేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోమవారం భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు కావున భారత దేశ పాలన యొక్క పవిత్ర గ్రంధాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆత్మకూరు మండల కేంద్రంలో పూలమాలవేసి నివాళులర్పించి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు, మాజీ ఎంపిటిసి బయ్య రమ- రాజు ,మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ ,కోశాధికారి జక్కుల మహేందర్ ,బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి ,గూడెప్పాడ్ వార్డ్ మెంబెర్లు కందకట్ల లలిత,బలభద్ర మౌనిక, బూత్ అధ్యక్షులు మాచర్ల స్వామి ,అల్లె మహేందర్ ,బలబద్ర దినేష్ ,కందకట్ల దిలీప్, పరికి దేవేంద్రస్వామి, రేమిడి కార్తిక్ రెడ్డి ,మాచర్ల తిరుపతి ,తోట సునీల్, బొల్లం నవీన్, ఊకంటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు





# రంగయ్యపల్లికి భూ విరాళం అభినందనీయం

## - మంత్రి పొన్నం





భీమదేవరపల్లి, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి భూమి విరాళంగా అందించడం అభినందనీయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం ఆయన గ్రామాన్ని సందర్శించి బతుకమ్మ ఆట స్థలానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.40 లక్షల విలువైన 33 గుంటల భూమిని గ్రామ అవసరాల కోసం విరాళంగా అందించిన లక్కిరెడ్డి తిరుపతిరెడ్డిని మంత్రి శాలువాతో సత్కరించారు. తమ సొంత భూమిని గ్రామాభివృద్ధి కోసం విరాళంగా ఇవ్వడం గొప్ప మనసుకు నిదర్శనమని ప్రశంసించారు. ఈ స్థలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే పూర్తి బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగా ఎన్నికైన సర్పంచుల నుంచి అభివృద్ధి ప్రతిపాదనలు స్వీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలోనే మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూ సేకరణకు రూ.50 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. కాలువల నిర్మాణానికి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కేతిరి లక్ష్మారెడ్డి, గ్రామ సర్పంచ్ మండల రజిని మహేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం

## - సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ-అనిల్





మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో గ్రామ సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ - అనిల్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి దిశానిర్దేశం చేసే మహా గ్రంథమని, స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవిస్తున్నామని తెలిపారు. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశభక్తి, ఐక్యత, సోదరభావాన్ని మరింత బలపరిచే పర్వదినమని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులతో పాటు విధులను కూడా ప్రతి పౌరుడు బాధ్యతగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.జాతీయ జెండా మన దేశ గౌరవానికి, త్యాగాలకు ప్రతీక అని, దాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని చెప్పారు. ఐక్యతతో, రాజ్యాంగ విలువలతో ముందుకు సాగితే భారతదేశం ప్రపంచంలో మరింత శక్తివంతమైన దేశంగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కార్యదర్శి సృజన,ఉప సర్పంచ్ దైద ఉప్పలయ్య,వార్డు సభ్యులు,నాయకులు,యువత,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వడ్డేకొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ పౌరునికి అవమానం

## - గణతంత్ర వేడుకలకు పిలిచి అగౌరవపరిచిన ప్రధానోపాధ్యాయురాలు

## - కార్యక్రమం ముగియకుండానే వెనిగిరికి వెళ్ళిపోయిన వైనం

## - గ్రామపంచాయతీ నందు ప్రెస్ మీట్ లో వెల్లడించిన సర్పంచ్




పెద్దవంగర; జనవరి 26; (సూర్య న్యూస్); గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ కు అవమానం జరిగిన సంఘటన వడ్డేకొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. మండలంలోని వడ్డేకొత్తపల్లి సర్పంచ్ దంతాలపల్లి పరశురాములు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శేషవల్లి ఆహ్వానం మేరకు ఘనతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన సందర్భంలో ప్రథమ పౌరుడనైన తనను స్టేజి మీదకు పిలవకుండా తను మాత్రమే ప్రసంగిస్తూ కార్యక్రమాన్ని నడిపిస్తూ అగౌరవ పరచడంతో వెనుదిరిగి వచ్చానని, గణతంత్ర వేడుకలకు పిలిచి అగౌరవపరిచిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శేషవల్లి పై ఎంఈఓ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. గ్రామ ప్రథమ పౌరుడిని అవమానపరిచిన ప్రధానోపాధ్యాయురాలు శేషవల్లి పై చర్య తీసుకోవాలని వేలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రగొర్ల రమేష్, వార్డు సభ్యులు గద్దల యాకలక్ష్మి యాకయ్య, కేశబోయిన రేణుక రామరాజు, మాజీ ఉపసర్పంచ్ మొగ్గిగాడుదుల శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు

## - రెపరెపలాడిన మువ్వల జెండా

## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు ప్రజాప్రతినిధులు

## - జాతీయ నేతల వేషాధారంలో ఆకట్టుకున్న విద్యార్థులు





తరిగొప్పుల జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం రోజున మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి ఏ గ్రామంలో చూసిన మువ్వల జెండా రెపరెపలాడాయి ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు తహసిల్దార్ కార్యాలయంలో మైపాల్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీదేవి ఎంపీడీవో కార్యాలయంలో లావణ్య జెండాను ఆవిష్కరించారు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్లు మరియు పంచాయతీ కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు పలు పాఠశాలలో చిన్నారులు జాతీయ నేతల వేషాధారణలో ఆకట్టుకున్నారు ఇట్టి కార్యక్రమాలను ఉద్దేశించి అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చిందని దాని తర్వాత 1950 జనవరి 26న భారతదేశంలో రాజ్యాంగం అమలైంది దీని ప్రకారమే భారత ప్రజాస్వామ్య సార్వత్రిక గణతంత్ర దేశంగా అవతరించిందని అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటారని వారు తెలిపారు

# కొడకండ్లలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - మై రెడీమర్ స్కూల్ లో దేశభక్తి వెల్లువ



కొడకండ్ల, జనవరి 26మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండల కేంద్రంలో మై రెడీమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే వినూత్న కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ఒక్కొక్కరిగా కాకుండా సమిష్టిగా భారతదేశ పటాన్ని ప్రతిబింబించేలా నిలబడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత మాత ఆకారాన్ని ప్రతిబింబించిన ఈ ప్రదర్శనను చూసి గ్రామ ప్రజలు గర్వంతో మంత్రముగ్ధులయ్యారు.అనంతరం జాషువా నవమణి గారి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ జరగగా, జాతీయ గీతాలాపన నడుమ విద్యార్థుల కళ్లలో దేశభక్తి మెరిసింది.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలు, పౌరుల బాధ్యతలు, దేశం కోసం జీవించాల్సిన అవసరం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదువు అనేది ఉద్యోగం కోసమే కాకుండా సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తయారవ్వడానికి ఉపయోగపడాలన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించడం, చట్టాలను పాటించడం, అందరినీ సమానంగా చూడడమే నిజమైన దేశభక్తి అని ఆయన పేర్కొన్నారు.తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో కోలాటాల నృత్యాలు, దేశభక్తి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఝాన్సీ లక్ష్మీబాయి, గాంధీజీ, అంబేద్కర్, భరతమాత వేషధారణలో సందేశాత్మక ప్రదర్శనలు ఇచ్చారు.వీధుల్లో నిర్వహించిన ర్యాలీ నినాదాలతో మార్మోగగా, "జై హో భారత దేశమా", "జై హో రాజ్యాంగమా" అనే నినాదాలు వినిపించాయి. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని వారిని ప్రోత్సహించారు.స్కూల్ ఇంచార్జి హెడ్ సునేష్ నాగలాండ్ గారి పర్యవేక్షణలో, చైర్మన్ మరియు ఉపాధ్యాయుల సమర్పణతో నిర్వహించిన ఈ వేడుకలు కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా విద్యార్థుల జీవితాల్లో నిలిచిపోయే ఒక మధుర జ్ఞాపకంగా నిలిచాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలల్లో పండుగ వాతావరణం

## కౌసల్యదేవిపల్లి, రూపుల తండా స్కూళ్లలో నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ.





నర్సింహులపేట జనవరి 26 సూర్యా మేజర్ న్యూస్. సోమవారం77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌసల్యదేవిపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అన్నంగి నరేష్ హరి చందన (మాజీ వార్డ్ మెంబర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు) విద్యార్థులకు నోటుబుక్కులు,పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే రూపుల తండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన నోటుబుక్కులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ ఎర్రుపల ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు గడ్డి మహేష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ బానోత్ సురేష్, ఎర్రుపల విద్యాకర్, అందే మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్న అన్నంగి నరేష్ హరి చందన దంపతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలువాతో సన్మానించారు.

# భారత రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం

## - 77 గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్





కొడకండ్ల,సూర్యా మేజర్ న్యూస్. మండలంలోని కొడకండ్ల, గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో గ్రామ సర్పంచ్ దూలం మమత– సతీష్ గౌడ్ పాల్గొన్నారు,జెండా ఆవిష్కరణ గ్రామ కార్యదర్శి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి దిశానిర్దేశం చేసే మహా గ్రంథమని, స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహానీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవిస్తున్నామని తెలిపారు. గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశభక్తి, ఐక్యత, సోదరభావాన్ని మరింత బలపరిచే పర్వదినమని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులతో పాటు విధులను కూడా ప్రతి పౌరుడు బాధ్యతగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా మన దేశ గౌరవానికి, త్యాగాలకు ప్రతీక అని, దాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని చెప్పారు. ఐక్యతతో, రాజ్యాంగ విలువలతో ముందుకు సాగితే భారతదేశం ప్రపంచంలో మరింత శక్తివంతమైన దేశంగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి మహేష్ కుమార్,ఉప సర్పంచ్ ఎండి సన్న,వార్డు సభ్యులు,వి ఓ ఏలు, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,నాయకులు,యువత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్‌రామ్మూర్తికి ఘన సన్మానం



పెద్దవంగర; జనవరి 26; (సూర్య న్యూస్); ఇటీవల డాక్టరేట్ పొందిన పెద్దవంగర మండలం వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రామ్మూర్తికి ఘనంగా సన్మానం చేశారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ వడ్డేకొత్తపల్లి వార్డు సభ్యుడు అయిన కుమ్మరి రామ్మూర్తి జర్నలిజం, సామాజిక సేవా కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా సోమవారం వడ్డేకొత్తపల్లి గ్రామపంచాయతీ నందు స్థానిక సర్పంచ్ దంతాలపల్లి పరశురాములు, ఉపసర్పంచ్ ఎర్రగోర్ల రమేష్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ నాకు డాక్టరేట్ రావడం ఎంతో గర్వకారణం అని, తద్వారా గ్రామానికి ఎంతో కీర్తి ప్రతిష్టలు దక్కుతాయని, సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశబోయిన కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి బిర్రు పరమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, కారోబార్ పరుశరాములు, ప్రెస్ క్లబ్ సభ్యులు కందుల బుచ్చన్న, గుల్లపల్లి సదానందం, తులసి వేణు, రాయరపు రాజు, నాయకులు గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, కేశబోయిన రామరాజు, యాకన్న, గద్దల యాకన్న, యూత్ నాయకులు శ్రీరామ్ నవీన్, కేశబోయిన సోంబాబు, దంతాలపల్లి ఎల్లయ్య, ఉన్నారు.

# కల్లెం హైస్కూల్ అభివృద్ధికి రూ. 15,000 విరాళం

## - మాజీ మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు






లింగాలఘణపురం జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కల్లెం గ్రామ ఉన్నత పాఠశాలలో జనగామ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు తన ఉదారతను చాటుకున్నారు. సోమవారం పాఠశాలలో జరిగిన వేడుకలకు హాజరైన ఆయన, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల కోరిక మేరకు పాఠశాల గదుల సుందరీకరణకు (పెయింటింగ్) ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. క్లాస్ రూమ్స్ పెయింటింగ్ పనుల కోసం తన వంతు సహాయంగా రూ. 15,000 (అక్షరాలా పదిహేను వేల రూపాయలు) నగదును పాఠశాల కమిటీకి అందజేశారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా తక్షణమే పెయింటర్లను పిలిపించి పనులను ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లెం గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఆంజనేయులు గారి తక్షణ స్పందనకు, విద్యపై ఆయనకున్న మక్కువకు గ్రామస్తులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# గూడూరు మండల తహశీల్దార్ ను సన్మానించిన పాత్రికేయులు



గూడూరు జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఏఇఆర్ఓ గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న గూడూరు తాసిల్దార్ నాగ భవాని గారిని సోమవారం రోజు టిడబ్ల్యుజేఏ మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ యూనియన్ అధ్యక్షులు ఎస్ టి ఓ మహమ్మద్ రఫీ,జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు టియుడబ్ల్యూజేఏ మండల అధ్యక్షులు యాకంబరం, జిల్లా నాయకులు కోరే పాపయ్య, కోశాధికారి కుందూరు కర్ణాకర్ రెడ్డి సహాయ కోశాధికారి మహమ్మద్ యాకూబ్ అలీ, సదువాల వీరస్వామి, రాష్ట్ర నాయకులు బానోత్ నరసింహన్, భూక్యా నరసింహ, భూక్యా మోహన్.లతో పాటు పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు మరియు ట్రోఫీలు అందజేత

## – యూఎస్ఏ చికాగో ఆర్గనైజింగ్ కమిటీ






తరిగొప్పుల జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యూఎస్ఏ చికాగో ఆర్గనైజింగ్ కమిటీ తరఫున పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 6 నుంచి 10 వ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు రూపంలో 33 వేల రూపాయలు అందజేశారు అంతేకాకుండా ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు 374 ట్రోఫీలు 12 మంది వాలీబాల్ స్పోర్ట్స్ టీషర్ట్స్ షాట్స్ షూస్ అందజేశారు, 18 క్రికెట్ బాల్స్ రెండు వాలీ బాల్స్ రెండు క్రికెట్ బ్యాట్ స్టంప్స్, విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు కొయ్యడ భాస్కర్, పిండి రవీందర్ లు మాట్లాడుతూ మా పిల్లల వలె మీరు కూడా ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని వారు తెలుపుతూ పాఠశాలను పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తల్లిదండ్రులందరూ ప్రైవేట్ పాఠశాల కు విద్యార్థులను పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించాలని తరిగొప్పుల మండలంలోని తల్లిదండ్రులకు వారు పిలుపునిచ్చారు సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు అభివృద్ధికి ఎల్లవేళ కృషి చేస్తానని వారు తెలుపుతూ మంచినీటిని వసతిని కల్పిస్తారని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లావణ్య, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి పాలెపు విజయ జోసఫ్ బేబీ యూసఫ్ పద్మ అమర్నాథ్ శ్రీనివాస్ నాగరాణి అనిత కవిత సుమలత రవి కుమారస్వామి సంధ్య నరేందర్ గ్రామ ఉపసర్పంచ్ చిలువేరు మహేందర్ వార్డు సభ్యులు వేణుగోపాల్ రెడ్డి మహిపాల్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటముల కన్నా క్రీడా స్ఫూర్తి ముఖ్యం

## - ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం
## - గోపాల్ నగర్ సర్పంచ్ పేర బోయిన కళ్యాణి పరుశరాములు



బచ్చన్నపేట జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామపంచాయతీలో సంక్రాంతి సంబరాల సందర్భంగా సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశు రాములు, ఉపసర్పంచ్ చింతల కర్ణాకర్ లు ఏర్పాటుచేసిన ఆట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి,రైతు సమన్వ సమితి మాజీ అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్ రెడ్డి తో పాటు కళ్యాణి పరుశరాములుపాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి గ్రామ ప్రజలతోపాటు పెద్దలు సహకరించాలని కోరారు. ముఖ్యంగా గ్రామంలో ప్రజలు ఎక్కువగా నిరక్షరాస్యులు ఉన్నారని, తమ పిల్లలందరికీ అక్షరాభ్యాసం చేసి అక్షరాస్యతలో మండలంలో మొదటి స్థానంలో ఉండాలని కోరారు. గ్రామంలో ఎలాంటి సహాయం చేయడానికి ముందు ఉంటానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ,మాజీ సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ
### - మురిసిన మువ్వన్నెల జెండా








పెద్దవంగర: జనవరి 26; (సూర్యా న్యూస్); 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పెద్దవంగర మండలంలో ఘనంగా జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై ప్రమోద్ కుమార్ పతాకావిష్కరణ చేశారు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుమాధవ్, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో , పెద్దవంగర మండల కేంద్రంలోని హై స్కూల్ నందు ఎంఈఓ బుధారపు శ్రీనివాస్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ఓ స్రవంతి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లౌకిక, సామ్యవాద, సౌభ్రాతృత్వానికి మారుపేరు భారత రాజ్యాంగం అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి వల్ల రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు ప్రతి వ్యక్తికి స్వతంత్రం లభించిందని, హక్కులు కల్పించబడ్డాయని ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్యాలయాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేకొత్తపల్లిలో జాతీయ జెండాకు అవమానం



పెద్దవంగర; జనవరి 26; (సూర్య న్యూస్); పెద్ద వంగర మండలంలోని వడ్డె కొత్తపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వడ్డేకొత్తపల్లి బస్టాండ్ నుండి పెద్దవంగర పోయే రోడ్డు పక్కన జాతీయ జెండా బొంగుకు మధ్యలోనే ఎగురుతున్న దృశ్యం కనిపించింది. కొందరు రాజకీయ నాయకులు నిర్లక్ష్యంగా ఇలా బొంగుకు మధ్యలోనే జాతీయ జెండాను ఉంచడం దేశ సమైక్యతను, జాతీయ లౌకికత్వాన్నీ, జాతీయవాదాన్ని కించపరచడమేనని గ్రామ ప్రజలు అన్నారు.

## బేతంచర్ల పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



గూడూరు జనవరి 26 మేజర్ న్యూస్( సూర్య) సోమవారం రోజున మండలంలోని బేతంచెర్ల జిపిఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల లో. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న విద్యార్థులకుబహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ఉపాధ్యాయులు రేగ సాంబయ్య, సుంచ లక్ష్మయ్య, అంగన్వాడి టీచర్ తిరుపతమ్మ, పూలమ్మ, హేమలత,గ్రామ పెద్దలు ఈసం రామయ్య, కొట్టెం లక్ష్మయ్య, కొట్టెం నరసింహారావు, ఈసం వెంకన్న, సులేమాన్, కొట్టెం నవీన్,సనప వెంకన్న, పల్లవి రమ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దీనోత్సవ వేడుకలు చేసిన బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ



కొడకండ్ల,జనవరి 26మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల,మండల కేంద్రంగా ఏర్పాటు అయిన సామాజిక కార్యక్రమాల లో మండల కేంద్రంగా ముందు వరుస లో ఉండే బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ వేదికగా అధ్యక్షులు గుర్రం.రమేష్, గౌరవ అధ్యక్షులు అక్బర్, మరియు రవి చిలుసాని పెరిక ఆద్వర్యంలో గణంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు, ముఖ్య అతిధిగా ఫాల్గొన్న కొడకండ్ల,గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ దూలం. మమతా సతీష్ శన్నా ఈ సంధంర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలు అయిన రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకుంటూ రాజ్యాంగ స్పూర్తితో ప్రజా సేవకు మా సంస్థ సేవలు కోనసాగిస్తుంది అని తెలియజేయడం జరిగింది. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్బంగా సర్పంచ్ మమతా సతీష్ మాట్లాడుతూ సోసైటీ చేసే కార్యక్రమాలను గురించి ఏంతో మంది నిరుపేదలకు, ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు,ఆరొగ్యపరంగా, ఆర్థికంగా కుటుంబ పెద్దలను కోల్పోయిన కుటుంబాలను కూడా స్వచ్ఛందంగా గత మూడు సంవత్సరాల నుండి 20 లక్షలకు పైగా కార్యక్రమాలు స్వంత ఖర్చుల తో చేసిన బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ ని సభాముఖంగా అభినందించడం.

## పూర్వ విద్యార్థులఆత్మీయ సమ్మేళనం



నెల్లికుదురు జనవరి 26 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1964బి1969 సంవత్సరాలఐదు బ్యాచుల పూర్వ విద్యార్థులు సోమవారం గణతంత్ర వేడుకలలో పాల్గొనిఅనంతరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి,విద్యా నేర్పిన గురువులకు సన్మానం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి, గతకొద్ది సంవత్సరాలుగా అదేపాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ,ద్వితీయ స్థానాలలోగెలుపొందిన విద్యార్థులకు ఆర్థికంగా సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో వారిమధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలోగురువులు సంజీవరెడ్డి,వెంకటేశ్వర స్వామి,పూర్వ విద్యార్థులుఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు, గడ్డి లక్ష్మీనరసయ్య,అప్ప నాథస్వామి,సోమయ్య, సదానందచారి, ఆంజనేయులు, మల్లారెడ్డి, ఉపేందర్,రాంబాబు,అరుణ,సదాశివ పాల్గొన్నారు

## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ టౌన్, జనవరి 26 , మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఎన్నికల కోఆర్డినేటర్ దాసరి రావిష్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీరమహిళలు, మాజీ కౌన్సిలర్ దాసరి అర్షిక, మోదుగు కాటయ్య, మెరుగు చక్రపాణి, వేర్పుల ప్రత్యుష్ అనిల్, కె. ఉదయ్ నాయకులు పాల్గొన్నారు.

## గూడూరు నూతన సర్పంచును సన్మానించిన డాక్టర్ ఏపూర్ రవీందర్ రెడ్డి



గూడూరు జనవరి 26 మేజర్ న్యూస్( సూర్య): సోమవారం రోజున మండల కేంద్రంలోని సనాతన శివాలయంలో ఆలయ చైర్మన్ డాక్టర్ ఏపూర్ రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమ ఉద్దేశం నూతనంగా గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిచిన వాంకుడోత్ సునీత కొమ్మాలు ,ఉపసర్పంచ్ చంటి స్వామి వార్డు సభ్యులను సనాతన శివాలయం చైర్మెన్ డాక్టర్ఏపూర్ రవీందర్ రెడ్డి గారు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి ,సనాతన శివాలయం కమిటీ అధ్యక్షులు గాదె సాగర్ ,ప్రధాన కార్యదర్శి పెసరి శివ ,కమిటీ సభ్యులు సోమశేఖర్ ,బండారి యుగేందర్ ,కందికొండ శ్రీనివాస్ ,బొల్లి కొండ రాజు ,మురళి ,బానోతు విజయ్ కుమార్ రాజేష్ , రాజు ,ఆలయ ప్రధాన అర్చకులు భాను శాస్త్రి ,అర్చకులు సతీష్ పాండే గ్రామ పెద్దలు,కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జాతీయ జెండాలు



ఆత్మకూరు జనవరి 26, సూర్య (మేజర్ న్యూస్): మండలంలో తహసిల్దారు మండల ప్రజా పరిషత్, విద్యా వనరుల కార్యాలయం,ప్రభుత్వ కళాశాల, ప్రభుత్వ పాఠశాలలు, ప్రవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, మండలంలోని వివిధ గ్రామాల నూతన సర్పంచులు , వివిధ కుల సంఘాల లో ,అన్ని రాజకీయ పార్టీలలో 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడల్లో మువ్వన్నెల జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ఈ సందర్బంగా జండాలకు మొదట బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులు అర్పించుచు ,పండ్లు, పందారాలు ,బిస్కెట్స్, చాక్లెట్స్ పంచిపెట్టారు.

# ఆటల పోటీలకు ప్రైజుల బహుకరణ

## - ప్రధానోపాధ్యాయుడు యాకయ్య



దంతాలపల్లి,జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కుమ్మరికుంట్ల ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రు.3700 విలువ చేసే ప్రైజ్ లను గ్రామానికి చెందిన ధాత ఉపాధ్యాయ దంపతులు చిరగాని రమేష్ - రోజా కుమారి తల్లిదండ్రులు కీ.శే. చిరగాని నరసయ్య సోమక్కల జ్ఞాపకార్థంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు యాకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలో చదివే విద్యార్థుల అభివృద్ధికి గ్రామస్తులు, విద్యాభిమానులు సహకరించడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ- అనిల్,గ్రామ ఉప సర్పంచ్ ఉప్పలయ్య,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా మువ్వన్నెల రెపరెపలు

## - 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





నెల్లికుదురు జనవరి 26 మేజర్ న్యూస్(సూర్య) 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో కన్నుల పండుగగా మువ్వన్నెల రెపరెపలు కనువిందు చేశాయి. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగాపోలీస్ స్టేషన్లో ఏఎస్సై గుంటుక యాకయ్య, మండల విద్యావనరులశాఖ కార్యాలయంలో మండలవిద్యాశాఖఅధికారి జి రాందాస్,ఎంపీడీవో కార్యాలయంలో సింగారపు కుమార్,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చందా నరేష్,ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఉపేందర్ రావ్,ప్రాథమికఆరోగ్యకేంద్రంలోవైద్యాధి కారి రమ్య,మండల విద్యుత్ కార్యాలయంలో ఏఈ సింధు,శ్రీరామగిరి పిఏసిఎస్ లోసీఈవో కత్తుల వెంకన్న, నెల్లికుదురు మేజర్ గ్రామపంచాయతీ లో సర్పంచ్ పులి వెంకన్న ఉప సర్పంచ్ వెంకన్న తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేసి, మిఠాయిలు పంచారు.

# పత్తిపాక గ్రామ కార్యదర్శి పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

## - ఎనిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు



శాయంపేట, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య : నెల క్రితం పత్తిపాక గ్రామంలో 200 వీధి కుక్కలను విషపు ఇంజక్షన్లతో చంపినందుకుగాను గ్రామ కార్యదర్శి రాజారాంపై ఎనిమల్ ఫౌండేషన్ అఫ్ ఇండియా ఎన్జీవోలు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనిమల్ వెల్ఫేర్ ఆక్టివిటీ మెంబర్ మూల రజిని మాట్లాడుతూ నెల రోజుల క్రితం పత్తిపాక గ్రామంలో 200 వీధి కుక్కలను విషపు ఇంజక్షన్లు చేసి చంపివేశారని తెలిపారు. గ్రామస్తుల నుంచి వివరణలు కోరగా గ్రామంలో తిరుగుతున్న వీధి కుక్కలను గ్రామ కార్యదర్శి విషపు ఇంజక్షన్ల ద్వారా చంపించారని తెలిపారని అన్నారు. మూగజీవాల ప్రేమానురాగాలతో మెలగాలని వాటిని చంపి వేయడం నేరమని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు మూగజీవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వాటిని చంపి వేయకుండా, వాటి వల్ల ప్రజలకు కూడా ఎలాంటి హాని కలవకుండా చూడాల్సిన బాధ్యత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఉన్నదని తెలిపారు. స్థానిక పశు వైద్యులు కుక్కలకి సంతానం కలగకుండా సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేయాలని తెలిపారు. మూగజీవాల పట్ల ప్రేమతో ఉండాలని, వాటిని చంపివేయడం మా పాపమని అన్నారు. వీధి కుక్కలను చంపిన పత్తిపాక కార్యదర్శి పై కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో క్రియాల్టీ క్రియేషన్ మేనేజర్ ఎనిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఎన్జీవో ఏదులాపురం గౌతమ్, ఎనిమల్ వెల్ఫేర్ యాక్టివిస్ట్ ఎలప్రోలు అనిత, కీర్తి పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగరవేతపై వివాదం!

## - నిబంధనలకే సవాల్?

## - గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భిన్న నిర్ణయాలు

## - ప్రత్యేక అనుమతులున్నాయా? లేక నిబంధనల ఉల్లంఘనా?

భీమదేవరపల్లి, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేత అంశం వివాదాస్పదంగా మారింది. రాజ్యాంగ నిబంధనలు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గణతంత్ర దినోత్సవం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని పంచాయతీ సెక్రటరీలు ఎగరవేయాల్సి ఉండగా, కొన్ని గ్రామాల్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచులే జెండాను ఎగరవేయడం చర్చకు దారితీసింది. ఈ విషయంపై స్థానికంగా అధికార వర్గాల్లో గందరగోళం నెలకొంది. గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ ప్రాముఖ్యత కలిగిన జాతీయ పండుగ కావడంతో, నిబంధనలకు కట్టుబడి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. అలాంటి కీలక రోజున అధికారిక విధానాలకు విరుద్ధంగా వ్యవహరించారా? లేక స్థానికంగా తీసుకున్న నిర్ణయమేనా? అన్న అంశంపై స్పష్టత లేకపోవడంతో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఎంపీడీవో వీరేశం వద్ద వివరణ కోరేందుకు అధికారులు ప్రయత్నించినప్పటికీ, ఆయన నుంచి స్పష్టమైన స్పందన రాలేదని సమాచారం. దీంతో వ్యవహారం మరింత చర్చనీయాంశంగా మారింది. కొందరు ప్రజాప్రతినిధులు సర్పంచులకు కూడా జెండా ఎగరవేసే హక్కు ఉందని వాదిస్తుండగా, మరికొందరు అధికారులు మాత్రం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ సెక్రటరీలే జాతీయ పతాకాన్ని ఎగరవేయాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారిక నిబంధనలకు విరుద్ధంగా జెండా ఎగరవేత జరిగిందా? లేక ప్రత్యేక అనుమతులతోనే నిర్వహించారా? అనే అంశాలపై ఉన్నతాధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లయితే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటారా? లేక దీనిని సాధారణ అంశంగా పరిగణిస్తారా? అన్నది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లా స్థాయిలో ఈ వ్యవహారంపై అధికారులు ఎలా స్పందిస్తారో, భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు తలెత్తకుండా ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేస్తారో అన్నది ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్



పెద్దవంగర: జనవరి 26: (సూర్య న్యూస్): పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన సుంకరి నత్తి సోమక్క అనారోగ్యంతో మృతిచెందగా ఆమె పార్థివ దేహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి మనో ధైర్యాన్నిచ్చి ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, సీనియర్ నాయకుడు సంకెపల్లి రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు సుంకరి ఓంకార్, చిలుక సంపత్, చెరుకు యాకయ్య, మాజీ వార్డు సభ్యులు ఏదునూరు రాములు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# గురు రత్న అవార్డు సాధించిన జనగామ వాసి బి. చంద్రకళ

## - ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు

## - చెన్నై ఏఎంఈటి యూనివర్సిటీ చేతుల మీదుగా సత్కారం



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి జనవరి 26 మేజర్ న్యూస్): జనగామ జిల్లా మద్దూరు మండలంలో గల తెలంగాణ మోడల్ స్కూల్లో ఇంగ్లీష్ పీజీటీగా విధులు నిర్వహిస్తున్న జనగామ వాసి బి. చంద్రకళని, విద్యార్థులకు అందిస్తున్న విశిష్ట సేవలకు గాను గురు రత్న -2026 అవార్డుతో సత్కరించారు.చెన్నైలోని ఏఎంఈటి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, వారిని ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసి ఈ అవార్డును అందజేశారు. చంద్రకళ సేవలు, విద్యా రంగంలో ఆమె చూపుతున్న నిబద్ధత, కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జె. రామచంద్రన్ తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బి. చంద్రకళ మాట్లాడుతూ, తనకు ఈ గౌరవం దక్కడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ అవార్డును అందజేసిన ఏఎంఈటి యూనివర్సిటీ యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం మొత్తం చంద్రకళని అభినందించారు.విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు నైతిక విలువలు నేర్పడంలో మరింత కృషి చేస్తానని, ఈ అవార్డు తనపై ఉన్న బాధ్యతను ఇంకా పెంచిందని చంద్రకళ తెలిపారు.

# ఏకేవీఆర్ జూనియర్ కళాశాలలో రజతోత్సవ వేడుకలు



భీమదేవరపల్లి, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని ఏకేవీఆర్ జూనియర్ కళాశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న కళాశాల విద్యార్థి మాడుగుల ఆదిత్యను డీఐఈఓ గోపాల్ శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు క్రీడలు, విద్యలో సమతుల్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. సుదర్శన్ రెడ్డి, డా. సుధాకర్, ఎంఈఓ సునీత రాణి, ఎస్ఐ రాజు, సర్పంచ్?లు జాలి ప్రమోద్ రెడ్డి, మాచర్ల కుమారస్వామి, కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.